స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం,ఏ

సంపుటి 16 * సంచిక 9 | హైద్రాబాద్ 9-1-63 బుధవారం * 6 పేజీలు 7 నయాపైసలు

పంజాబ్ మంత్రుల పోర్టు ఫోలియోలు

చండీగఢ్, జనవరి 8

పునర్ నిర్మాణపడిన పంజాబు మంత్రి మండలి సభ్యులకు ముఖ్య మంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ ప్రభుత్వ శాఖల తిరిగి అలాట్ చేశారు. పంజాబు మంత్రిమండలి సభ్యుల సంఖ్య 31 మంది తొమ్మిదికి తగ్గినందున ప్రభుత్వశాఖల అలాట్ మెంటులో మార్పులు అవసరమైనవి. తనవద్దనున్న శాఖలు గాక కైరాన్ రవాణా పహాణీశాఖల తీసుకున్నాడు. డాక్టరు గోపీచంద్ భార్గవకు అదనముగా ఆరోగ్యము మరియు శాసనశాఖలు లభించాయి. హోంమంత్రి మోహన్‌లాల్‌కు కైరోన్ ఎన్నికలు కార్మికశాఖలు వచ్చాయి.

బాలబంధు 'సంక్రాంతి సంచిక'

ముద్దులొలికే మూడు రంగుల ముఖచిత్రం, వింతలు విశేషాలు, హాస్యాన్ని ఒలికించే కథలు వ్యాసాలతో సంక్రాంతి సంచిక వేడి వెలువడింది. విడిప్రతి వెల 30 న. పై. సంవత్సర చందా రు. 4-30, ఆరు నెలలకు రు. 2-40, మూడు నెలలకు రు. 1-30 న. పై. అన్ని చోట్లా ఏజంట్లు కావాలి.

వివరములకు:
రమ పబ్లికేషన్స్ & బాలబంధు
787, తుర్రెబాజ్‌ఖాన్ రోడ్డు, హైద్రాబాద్.

సరిహద్దు వివాదముపై శ్రీమతి సిరిమావో సంప్రదింపులు

రాష్ట్రసమాచార పౌర సంబంధాలశాఖ దేశ రక్షణ కృషిపై తీసిన డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనాని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నగరములోని దిల్షాద్ థియేటర్‌లో ఈనెల 7వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

శుక్రవారం నుండి ఢిల్లీలో ప్రారంభం

రేపు ఘనా న్యాయ మంత్రి, 12వ తేదీన అలీసబ్రీల రాకగూడా

న్యూఢిల్లీ, జనవరి 8

గురువారం రాత్రి ఇచ్చటికి రానున్న సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే మరునాడు ప్రధాని నెహ్రూతో సంప్రదింపులు ప్రారంభింపగలరు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదంపై కొలంబో సమావేశ రాజ్యాలు అరు సిద్ధంచేసిన ప్రతిపాదనల వీరు ప్రధాని నెహ్రూకు వివరిస్తారు.

శ్రీమతి సిరిమావో బండారు నాయకే ప్రధాని నెహ్రూతో జరిపే సంప్రదింపులలో ఘనా న్యాయమంత్రి కోఫీ అసాంటే ఒఫోరియటా అక్యా అరబ్ రిపబ్లిక్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షులు అలీసబ్రి పాల్గొని సిలోన్ ప్రధానికి తోడ్పడగలరు. ఘనా న్యాయమంత్రి ఢిల్లీకి జనవరి 10వ తేదీన, అలీసబ్రి జనవరి 12వ తేదీన రాగలరు.

సిలోన్ ప్రధాని ఢిల్లీలో 5 రోజులుంటారు. భారత అధ్యక్షులు రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేనులు జనవరి 12వ తేదీలోగా కలపి చండీఘర్ భాక్రానంగల్‌ల సందర్శించడానికి వెళ్ళుతారు. ఢిల్లీలో ఉండగా శ్రీమతి నాయకే ఢిల్లీపరిసరాలలోగల సమాజ వికాస బ్లాకును చూస్తారు. యూనివర్శిటీ మహిళల భారతీయ ఫెడరేషన్ ఇచ్చే సన్మానాన్ని అందుకుంటారు. ప్రధాని నెహ్రూ శ్రీమతి బండారు నాయకే మరియు అలీసబ్రిలకు జనవరి 12వ తేదీన విందు ఇస్తారు. భాక్రానంగల్ నుండి ఢిల్లీకి తిరిగివచ్చి జనవరి 15న బొంబాయి మీదుగా కొలంబో వెళ్ళిపోతారు. అలీసబ్రి జనవరి 14న కైరోకు ప్రయాణమవుతారు. అలీసబ్రి రాష్ట్రపతితో విందారగిస్తారు. ఇంకా ఘనా న్యాయమంత్రి కార్యక్రమము స్థిరపరచబడలేదు. ఆతని వెంట ఘనా విదేశ వ్యవహారాల ఉపమంత్రి విదేశవ్యవహారాల మంత్రాలయ ప్రధాన కార్యదర్శి రాగలరు.

పాకిస్తాన్ - చైనా సంబంధాలు

అమెరికానుండి సహాయం యథాతథమేనట

రావల్పిండి, జనవరి 8

చైనాతోగల సంబంధాల పాకిస్తాన్ బాగా అభివృద్ధిపరచుకున్నదని అంత మాత్రాన యుద్ధపెడు స్టేట్సు నుండి లభించే ఆర్థిక, సైనిక సహాయాలలో ఏ మాత్రము గ్రహిలేదని పాక్ ఆర్థిక మంత్రి మహమద్ షోయాబ్ తెలిపాడు.

పాకిస్తాన్ ఏటా వంద మిలియన్ డాలర్ల సైనిక సహాయాన్ని అమెరికా నుండి పొందుతున్నది.

పాకిస్తానుకు చిన్నతరహా మరియు మధ్య రకం పరిశ్రమల స్థాపనలో సైనా తోడ్పడగలదని పాకిస్తాను చెకోస్లవేకియా నుండి యంత్ర పరికరాల కొనదలుస్తున్నదని షోయాబ్ తెలిపాడు.

మీ వద్ద బంగారం వృధాగా పడి ఉంటే అది మీకు నష్టదాయకమే

కాంగ్రెస్ అధ్యక్షుని బరువు తూగ గల వెండి

జాతీయ రక్షణ నిధికి ఇవ్వ జోధ్‌పూర్ ప్రజల పూనిక

జోధ్‌పూర్, జనవరి 8

ప్రధాని నెహ్రూ బరువుతో సమానమగు బంగారాన్ని జాతీయ రక్షణ నిధికి ఇచ్చిన జోధ్‌పూర్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య బరువుతో సమానమగు 147 పౌండ్ల వెండిని రక్షణ నిధికి ఈ నెల 11వ తేదీన ఇవ్వగలరు. ఇప్పటికే ఈ జిల్లాలో మణుగు 35 సేర్ల వెండి పోగరింపబడింది.

డక్కాలో 224 శతవృద్ధులు

డక్కా, జనవరి 8

డక్కానగర జనభా 5.5 లక్షలు ఇందులో మాయపండ్లు పూర్తి తేనుకున్నవారు 224మంది ఉన్నారు. వీరిలో పురుషులు 91మంది.

దక్షిణాది రాష్ట్రాల విద్యుచ్ఛక్తిఅవసరాలు

1976 వరకు 611 బిలియన్ కిలోవాట్లకు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 8

దక్షిణ భారతపు విద్యుచ్ఛక్తి అవసరాలు 1959 లో 281.07 బిలియన్ కిలోవాట్లు ఉండగా 1976 వరకు ఈ మూడు రెట్లు బిలియన్ కిలోవాట్లకు పెరుగగలదని అప్లైడ్ ఎకనమిక్ రీసర్చ్ నేషనల్ కౌన్సిల్ అంచనా వేస్తున్నది.

1976 వరకు పెరుగగల ఈ విద్యుచ్ఛక్తి డిమాండులో 84.5 శాతము పారిశ్రామిక పరముగా ఉంటుంది. ఈ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ లోకనాథన్ పత్రికా ప్రతినిధులకు ఈ వివరాలు విడుదలచేస్తూ దక్షిణాదిలోని ఆంధ్ర, మద్రాస్, కేరళ, మైసూర్ రాష్ట్రాలు అవసరాల పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పాదనను పెంచడానికి దిగువ సూచనలు చేశారు

1. ఆంధ్ర-మద్రాస్‌లలో థర్మల్ పవర్‌ను వృద్ధిపరచడము అన్ని రాష్ట్రాలలోగల జలవిద్యుచ్ఛక్తిఉత్పాదన అవకాశాల పూర్తిగా వినియోగించుకొనడము.

2. లోగ్గు గనులకు దూరముగా ఉన్న ప్రాంతాలలో అణువిద్యుచ్ఛక్తిని అభివృద్ధి పరచడము.

3. ఇప్పటి ఇంధన తైలాల శుద్ధి పరచే శక్తిని మూడు నాల్గు రెట్లు పెంచడము.

హోంగార్డులుగాచేరి దేశ సేవ చేయండి

స్కౌట్సు గైడ్సు కమిషనర్‌కు శ్రీ ఎం. పి. పాయ్ హితవు

హైదరాబాదు, జనవరి 8

దేశము దేశములో తలెత్తిన అవాంతర పరిస్థితులలో ప్రతిదియములోను కతినత్వము వహించవలసిందని అత్యవసర వస్తువులనే కొనవలసిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాని కార్యదర్శి ఖాన్ స్కౌట్సుగైడు రాష్ట్రశాఖ చీఫ్ కమిషనర్ శ్రీ యం. పి. పాయ్ నిన్న యిక్కడ జరిగిన ఒక సమావేశములో నలహా యిచ్చారు. దోమల్‌గూడాలోని గరల్ గైడ్ షెడ్స్ కేంద్రకార్యాలయములో నిన్న జరిగిన స్కౌట్ గైడు కమిషనర్లు జిల్లాప్రధాన సంయుక్త కార్యదర్శుల సమావేశంలో శ్రీ యం.పి. పాయ్ ప్రసంగిస్తూ అవసరమున్నంతవరకే వస్తువులను కొనుక్కొనే విధానము ధరలపరిస్థితి యథాతథముగా వుండుటకు దోహదకారి కాగలదన్నారు. పుకార్లు బయలుదేరకుండా చూడవలసిందని హోంగార్డులుగా చేరవలసిందని ఆయన సమావేశంలో సూచించారు. హోంగార్డులుగా చేరేవారు దేశానికి యెక్కువ సేవ చేసే అవకాశమున్నదన్న అభిప్రాయాన్ని శ్రీ యం.పి పాయ్ వ్యక్తం చేశారు. శీతాకాలము ముగిసి మీదట వైదురాక్రమణ తిరిగి ప్రారంభము కావచ్చునని వైమానికదాడి ప్రతిపాదనల పట్ల మర్యాద చూపేవారిని హెచ్చరిస్తూ ఈ సందర్భములో శ్రీ పాయ్ వెహోలియన్, హిట్లర్, స్టాలిన్ అనుసరించిన యుద్ధ విధానాలను ఉదాహరణలుగా పేర్కొన్నారాయన.

సమావేశ ప్రారంభములో గైడ్సు రాష్ట్ర కమిషనర్ శ్రీమతి రాంజీ శ్రీ యం.పి. పాయ్‌కి సమావేశానికి హాజరయిన స్వాగతము చెప్పి రక్షణనిధికి విరాళముగా రు 4 వేల చెక్కును, సైనిక సంక్షేమనిధికి విరాళముగా వెయ్యి రూపాయల చెక్కును రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ యం.పి. పాయ్‌కి అందచేశారు.

ఆదిలాబాదు జిల్లా గైడ్సు కమిషనరు శ్రీమతి పాలిముత్తుసాలేగం జిల్లా సంఘము తరపున రక్షణ నిధికి రు 1527లు నగదు, ఒక బంగారుగాజు, రెండు చెవుల కమ్మలు సమర్పించారు. వారంగల్ పూట్‌లోని జిల్లాగైడ్సుకమిషనరు శ్రీమతి బుల్లయ్య రక్షణ నిధికి రెండవ కిస్తీ విరాళముగా రు 620లు నగదు అందచేశారు.

రాష్ట్ర గైడ్సుకమిషనరు శ్రీమతి రాంజీ తాము తమ గైడు కమిషనర్ల తోడ్పాటుతో సైనికులకు 87,00 సిగరెట్లు, 8వేల పళ్ళపొట్లాలు, 6వందలు రేజర్ బ్లేడ్లు, సబ్బులు, పుస్తకాలు, 15వందలు మేగజైనులు సేకరించారని అది మేయర్ వెంకట్రియ కానుకలు కేంద్రానికి పంపబడుతున్నాయన్నారు.

మార్చి ఆఖరుకు కాంగో నుండిభారత సేనరాక

న్యూయార్క్, జనవరి 8

కాంగోలో పనిచేస్తున్న 5 వేల మందికి పైగాఉన్న భారత సైనికులు మొత్తంగా ఒకేసారి కాంగోనుండి యీ సంవత్సరము మార్చి అంతానికి పంపబడగలరని యిక్కడి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇంతకు మునుపు భారత ప్రభుత్వానికి లక్ష్యాన్ని సమితికి మధ్య జరిగిన సంప్రదింపుల ప్రకారం కాంగోలోని భారత సేనలో 5 వ వంతు సేనను జనవరి ఆఖరుకు పంపించివేయాలని నిర్ణయించ బడింది. కాని ప్రస్తుతం కటాంగా సేనలతో సమితి బలాలు పోరాటం నిర్వహించవలసి వస్తున్నందున భారత దళాలను జనవరిలో పంపడం ఆపివేయబడిందని మొత్తంగా భారత దళాలన్నీ మార్చి ఆఖరుకు పంపబడుతాయని సమితి ఉన్నతకార్యదర్శి ఉథాంట్ గత వారంలో తెలిపారట.

గ్రామీణ నీటి సరఫరా పథకాలు

హైద్రాబాద్, జనవరి 8

ఇప్పటి వరకు ఆరోగ్య, గృహనిర్మాణ, మునిసిపల్ పరిపాలనాశాఖ చూస్తున్న "గ్రామీణ నీటి సరఫరా" విషయాలను తక్షణమే ప్రణాళిక, స్థానిక పరిపాలనా శాఖకు మార్చడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. పై పథకం క్రింద చేపట్టిన కార్యక్రమాలపై స్థానిక పరిపాలనా శాఖ చీఫ్ ఇంజనీరు ఆధ్వర్యం వహిస్తారు.

జాతీయ గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య పథకాలకు సంబంధించిన అసంపూర్ణ (స్పిల్ ఓవర్) పథకాలు వాటి ముగింపుదశలో శాఖను మార్చడము హర్షణీయము కాదు గాబట్టి, ఇక మీదట కూడా ఆరోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు ఆధీనంలోనే నిర్వహించబడతాయి.

ద్వారకపద్ద దీపగృహం

కేంద్ర నౌకా రవాణా మంత్రిచే ప్రారంభోత్సవం

జామ్‌నగర్, జనవరి 8

కేంద్ర నౌకా రవాణా మంత్రి బాజపాయ్ గత సాయంత్రము ద్వారక వద్ద అతిశక్తివంతమైన దీపగృహానికి ప్రారంభోత్సవం చేశారు. 120 అడుగుల ఎత్తుగల ఈ కాన్సిలే ఈ దీపగృహము శక్తి లో కాట్ల ప్రకాశాన్ని కలిగి సముద్రంపై ప్రసరింపచేస్తుంది. దీని దీపశక్తి 8 మిలియన్ క్యాండిల్‌లు.

వరంగల్ జిల్లా ప్రస్తుత వసూళ్ళు టార్గెట్‌కన్న 8 శాతం మాత్రమే తక్కువ

పదోతేదీలోగా టార్గెట్ సాధిస్తామని కలెక్టరుఆశాభావం

వరంగల్, జనవరి 8

వరంగల్ జిల్లాలో జాతీయరక్షణ నిధి వసూళ్ళుటార్గెటు 12న్నర లక్షలు కాగా ఇప్పటికి రు. 10104482లు వసూలయ్యాయని కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి తెలిపారు.

ఇది జనవరి 5వరకూ అందిన నిధిని ఆధారపరచుకొని చెప్పబడింది.

టార్గెటులో 8 శాతము మాత్రమే ఇంకా కొరత ఉన్నదని అది జనవరి 10లోగా సేకరింపబడగలదని కలెక్టరు ఆశాభావము వెల్లడించారు.

విద్యార్థులలోని కళాతృష్ణను విని యోగించుకుని రక్షణనిధి సేకరణ నిమిత్తం నృత్యనాట్య ప్రదర్శనాల్ని నిర్వహించాలిందిగా శ్రీ శ్రీనివాసాచారి జిల్లాలోని పాఠశాలల హెడ్మాస్టర్లకు ఒక విజ్ఞప్తి చేశారు కూడా. గ్రామాలలో రాష్ట్రసమాచార శాఖ పంపిన డాక్యుమెంటరీల ప్రదర్శన ఏర్పాట్లుకూడా సాగాయి. జనవరి 26 నాటికి గ్రామీణ బాలబాలిక దళాలు, రక్షణ కార్మిక బ్యాండుకుల ఏర్పాట్లను గురించికూడా ఆర్. డి. ఓలు, వి. డి. ఓలు, తాసీల్‌దార్లకు ఆదేశాలివ్వబడ్డాయి.

నల్గొండసభలో నాలుగున్నర లక్షలు ముఖ్యమంత్రికి సమర్పణ

నల్గొండ, జన 8

నల్లగొండలో శనివారంనాడు జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి జిల్లాలో వసూలయిన 4.5లక్షల రూపాయల జాతీయరక్షణనిధి సమర్పించబడింది.

జిల్లా పౌరరక్షణ సమితి అధ్యక్షుడు కలెక్టర్ అగు అల్లాయాఖాన్ ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. సమావేశానికి తెలంగాణా ప్రాంతీయసంఘ అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంగా చౌటుప్పల్ కుకూడా వెళ్ళారు. అక్కడి బహిరంగసభలో ముఖ్యమంత్రికి వేసిన పూలమాల రు. 1116 లకు వేలంపాటలో శ్రీ వరకాంతం నారాయణరెడ్డి కొన్నారు. శ్రీ కొండా లక్ష్మణుచే వేయబడిన పుష్పహారాన్ని వేలము వేయగా మల్కాపూర్ కాలువార్ల సహకార ఫార్మింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ శేషయ్య కొన్నారు. శ్రీ హయగ్రీవాచారికి వేయబడిన హారమును రు. 800లకు శ్రీ వెంకట్రామారెడ్డి కొన్నారు.

చైనా ప్రవర్తన హేయమైనది

జపాన్ బౌద్ధసంఘ అధ్యక్షుని విమర్శ

పాట్నా, జనవరి 8

ఆసియాలోను ముఖ్యముగా భారతదేశముపట్లను చైనాప్రవర్తన పూర్తి బౌద్ధ ప్రపంచాన్నే కలచివేసిందని మహాయానా బౌద్ధుల ప్రధానశిక్షణ రెవరెండ్ పుజి పేర్కొన్నారు. ఈతను జపానులోని బౌద్ధుల సంఘ అధ్యక్షుడు గూడా. చైనా అనుసరించే కుటిలనీతి ప్రపంచములోని శాంతికాముక ప్రజలకు ప్రమాదముగాఉన్నదని ఈప్రమాదాన్ని నివారించేందుకు విరుగుడుగా తగు పద్ధతుల ఆలోచించాలని పుజి అన్నారు.

రెవరెండుపుజి నేపాలు వెళ్లుతున్నారు. ఆచ్చట వీరు చైనాజరిపిన దాడుల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేయగలరు.

యు. పి.లో ఎన్. సి. సి. శిక్షణ

లక్నో, జనవరి 8

ఎల్రే విద్యా సంవత్సరం నుండి ఉత్తర ప్రదేశ్‌లోని అన్ని విశ్వవిద్యాలయాలు కళాశాలలలో ఎన్. సి. సి. ట్రైనింగ్ నిర్బంధం చేయబడుతుంది. యు. పి. ముఖ్య మంత్రి శ్రీ సి. బి. గుప్త నేడు పత్రికా ప్రతినిధులకు ఈ అంశాన్ని తెలిపారు.

ఒళ్లుకాలిన ప్రమాదాలు

సికింద్రాబాద్, జన 8

గాంధీ ఆసుపత్రిలో శరీరంకాలి చికిత్సకు చేర్పబడిన శ్రీమతి బాలామణి (35) అను యువతి నిన్న ఉదయం ఆసుపత్రిలో చనిపోయింది ఆమె వంటఇంట పనిచేస్తుండగా చీరె అంటుకొని శరీరం కాలింది.

చిలకలపట్నం (ఉత్తర)నుండి అందిన వార్త ప్రకారం పల్లిసరధి గ్రామంలోని రయ్యిశామాలు అనుబాతడు ఒళ్ళుకాలి మరణించినట్లు తెలుస్తున్నది.

గూడూరు గనుల్లో జనవరి 2 న సంభవించిన ఒక ప్రేలుడు ప్రమాదంలో ఒకరు చనిపోయారు; మరో యిద్దరు గాయపడ్డారని నెల్లూరునుండి వర్తమానం వచ్చింది. పైదాపురం ఆసుపత్రిలో గాయపడినవారికి చికిత్స జరుగుతున్నది.

మరమగ్గాల పరిశ్రమ

న్యూఢిల్లీ, జనవరి 8

మరమగ్గాల పరిశ్రమ సమస్యల పరిశీలనకు భారత ప్రభుత్వం అశోక మెహతా చైర్‌మెన్‌గా ఒక కమిటీని వేసింది.

సాంకేతిక విద్యా సౌకర్యాల హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 8

మూడవ ప్రణాళికకై నిర్ణయించిన లక్ష్యాన్ని అందుకునేందుకు ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లలో 11590 సీట్లు పెంచడానికి ఉద్దేశింపబడింది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా క్రొత్తగా ఇంజనీరింగ్ కళాశాలలు పాలిటెక్నిక్‌ల ఏర్పరచే అవకాశము లేనందున ఈ ఏర్పాటు అవసరమవుతున్నది.

మూడవ ప్రణాళికాలక్ష్యాన్ని అనుసరించి ఇంజనీరింగ్ కళాశాలలలో 20 వేల సీట్లు డిప్లొమా కోర్సులకై 40వేల సీట్లు ఉండవలెను. అందువల్ల ఇంజనీరింగ్ కళాశాలలలో 16930, డిప్లొమా కోర్సులలో 80180 సీట్లు పెరుగగలవు.

ఈ ప్రణాళికయొక్క మొదటి రెండు సంవత్సరాలలో తెరువబడిన పాలిటెక్నిక్‌లు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నత సాంకేతిక విద్యా సంస్థలు గూడా సీట్లు హెచ్చింపునకు లెక్కలో నికి తీసుకోబడినవి. ఇంజనీరింగ్ కళాశాలలో 8వేల అడ్మిషన్లకు పాలిటెక్నిక్‌లలో 8450 అడ్మిషన్లకు అవకాశం కల్పించబడుతున్నది.

పాకిస్తాన్ జనపనార

కలకత్తా, జనవరి 8

భారత దేశం కోరినంత మేరకు జనపనారను పాకిస్తాన్ సంపదానికి సిద్ధంగా ఉన్నదని పాకిస్తాన్ వాణిజ్య మంత్రి వహీదుజ్జమన్ తెలిపారు. డక్కా నుండి కాట్మండు వెళ్ళుతున్న తనను పాకిస్తాన్ నాణ్యమైన జనపనారనే ఇండియాకు ఇవ్వగలదని వివరించారు.

జాతీయ రక్షణనిధికయి వజ్రఖచిత వేలం

హైదరాబాదు, జనవరి 8

హుచేన్ అలీకు చెందిన శ్రీ మహెంద్రా బాబాదాస్ జాతీయ రక్షణ నిధికి ఒక వజ్రఖచిత సమర్పించాడు. ఆయన ఇచ్చిన వజ్రఖచిత లకిడీకాపూల్ వద్దవున్న పబ్లిక్ హైద్రాబాదు శాలువా కంపెనీల్లోని కార్యాలయములో 1968 జనవరి 18వ తేదీన ఉదయము 11 గంటలకు బహిరంగ వేలములో అమ్మకానికి పెడతారు. దీనిని కొనదలిచినవారు వేలములో పాల్గొనవచ్చు.

ఎలిజబెత్ విల్లికి షోంబే రాక

ఎలిజబెత్‌విల్లి, జనవరి 8

కటాంగా నాయకుడు షోంబే రొడేషియా సరిహద్దు దుంకి నేడు ఎలిజబెత్‌విల్లికి చేరుకున్నాడు. పది రోజుల క్రితము ఈతను ఎలిజబెత్‌విల్లి నుండి వెళ్ళిపోయాడు

రాష్ట్రపతి రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, జనవరి 8

భువనేశ్వర్, విశాఖపట్టణం, మద్రాస్ పర్యటనను పూర్తి చేసుకొని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ఇచ్చటికి వచ్చారు.

సైనికులకై నూరు పడకల ఆస్పత్రి

న్యూఢిల్లీ, జనవరి 8

సైన్యంలోని దీర్ఘవ్యాధి గ్రస్తులకై నూరు పడకల ఆస్పత్రిని నిర్వహించుటకు వైద్యశాస్త్ర అఖిల భారత సంస్థ ముందుకు వచ్చింది. ఢిల్లీలోని సైనిక ఆస్పత్రులకు సలహా నిమిత్తం తమ సీనియర్ వైద్య అధికారుల ఈ సంస్థ పంపగలనని తెలిపింది.

నౌకా రవాణా చార్జీలు

న్యూఢిల్లీ, జనవరి 8

నౌకల రవాణా చార్జీల పెంచే విషయమై ఇండియా - పాకిస్తాన్‌ల రవాణా మరియు నౌకా అధికారులు చర్చించారు. వీరి సమావేశము రెండు రోజులపాటు సాగింది.

శుద్ధఆయుర్వేద కోర్సు కమిటి

అహ్మదాబాదు, జనవరి 8

అఖిలభారత స్థాయిలో బాలురు పండ్లకన్నా ఎక్కువకాలపు శుద్ధఆయుర్వేద కోర్సును నిర్ధారము చేయడానికి కేంద్ర ప్రభుత్వము ఒక కమిటిని వేసింది. దీనికి గుజరాత్ ఆరోగ్య మంత్రి మోహన్‌లాల్ బ్యాస్ చైర్‌మెన్.

సైనికులకై నూరు పడకల ఆస్పత్రి

న్యూఢిల్లీ, జనవరి 8

సైన్యంలోని దీర్ఘవ్యాధి గ్రస్తులకై నూరు పడకల ఆస్పత్రిని నిర్వహించుటకు వైద్యశాస్త్ర అఖిల భారత సంస్థ ముందుకు వచ్చింది. ఢిల్లీలోని సైనిక ఆస్పత్రులకు సలహా నిమిత్తం తమ సీనియర్ వైద్య అధికారుల ఈ సంస్థ పంపగలనని తెలిపింది.

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

పరు ప్రదర్శనము

1968 జనవరి 15, 16 తేదీలు

ప్రాస్పెక్టస్‌కొరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని పబ్లిక్ హాలిడే స్టాల్ తో సంప్రదించండి:

జాతీయ రక్షణ నిధికి రు. 25 వేలు విరాళమునకు తోడ్పడండి.

(Lx 68-17)

పౌర రైఫిల్ శిక్షణ కేంద్రాలు

అధిక సంఖ్యలో చేరవలసిందిగా విజ్ఞప్తి

హైదరాబాదు, జన 8

మాతృదేశ రక్షణకయి పౌరులను సమీకరించడము, శారీరికమైన జరిగే ముఖ్యరక్షణ వ్యాకలాపాలలో ఒకటి. రైఫిళ్ళను ఉపయోగించడంలో పౌరులకు తగు శిక్షణనిచ్చే పథకం ద్వారా దీన్ని సాధించవచ్చు. రాష్ట్రములోని వివిధ చోట్లలో పోలిస్ స్టేషన్‌లలో వెలసిల్లుతున్న పౌర రైఫిల్ శిక్షణ కేంద్రాల్లో యీ శిక్షణ ఇవ్వడము జరుగుతుంది.

ప్రస్తుతము, రాజధాని నగరంలో కలుపుకుని రాష్ట్రమంతటా ఇలాంటి శిక్షణా కేంద్రాలు 25 ఉన్నాయి. రైఫిల్ ఉపయోగించడానికి కుతూహలంగల ప్రజలందరూ వీటిల్లో సభ్యులుగా చేరవచ్చు. ప్రవేశరుసుము తలకు రూ. 3 లు మందుగుండుఖర్చు సభ్యులే భరించాల్సి ఉంటుంది. శిక్షణ కాలం ముగియుటకు ప్రతి సభ్యుడు 80 రౌండ్లు శల్యాల్సి ఉంటుంది. ఇందు కయ్యేఖర్చు రు. 2-61 న.పైసలు ప్రతి కేంద్రములో 60 మంది సభ్యులుగా చేరవచ్చు. ప్రతి రోజు ఒక్కసారిగా 25 మంది సభ్యులకు శిక్షణ యివ్వబడుతుంది. నిర్ణీత నిలబడి ప్రకారం శిక్షణ కోర్సు 7 పీరియడ్లుగా ఉంటుంది. ఒక్కొక్క పీరియడు ఒక గంటవరకు జరుగుతుంది. 50 మంది సభ్యులుగల జట్టుకు 15 రోజుల శిక్షణ ఉంటుంది. ప్రతిసభ్యుడు దినమునిడిచి దినము కేంద్రానికి వోజరు కావాలి. వ్యక్తిగతంగానూ, జాతీయ ప్రయోజనాల దృష్ట్యాను చూచేట్లయితే, యీ శిక్షణ అత్యవసరమైన స్వల్పం.

ప్రస్తుత అత్యయిక పరిస్థితి దృష్ట్యా ప్రజలు స్వయంగా దేశరక్షణకు సమాయత్తులవడానికి అత్యధికోత్సాహముతో రైఫిల్ శిక్షణా కేంద్రాలలో చేరాలి

దేశభక్తిగల ప్రతిపౌరుడూ విస్మరించరాని పౌర రైఫిల్ శిక్షణా కేంద్రములో చేరడానికి ముందుకు రావాలి. రైఫిల్‌ను ఏలా ఉపయోగించాలో తెలుసుకోవాలి. శిక్షణ కేంద్రములో చేరదలచుకొన్న వాళ్ళందరూ సభ్యులుగా చేరడానికి నగరములో అయితే పోలీసుడిప్యూటీ కమిషనర్‌ను, జిల్లాల్లో అయితే పోలీసు సూపరింటెండెంట్లను కలుసుకోవాలి.

సెలుగురికి శ్రీ వ్యవస్ రాక

పైనికులను కలిసి పరామర్శ

నిలుగురి, జన 8

కేంద్ర రక్షణమంత్రి శ్రీ పై. వి. చ్యవన్ నిన్న యీ ప్రాంతములోని పైనికదళాలనుసందర్శించారు. ఆయన వెంట సర్వసేనాని జనరల్ జె.ఎన్. చౌదరి, లెఫ్టినెంటు జనరల్ ఎస్.సి. సేన్ లెఫ్టినెంటు జనరల్ హార్బక్ష్ సింగ్‌లు కూడా ఉన్నారు.

ప్రజలనుండి మాతన సంవత్సర శుభాభినందనలు అందజేస్తున్నానని పైనికులకు శ్రీపై వి. చ్యవన్ తెలియజేశారు. పైనికాధికారులు, పైనికులు తమ సౌకర్యాన్ని నిలబెట్టుకోగలరని వారి బాయుకుల అధ్యర్యాన సాధ్యమంగా ప్రవర్తించగలరని శ్రీ చ్యవన్ ఆశించారు.

ఆయన స్థానికాసుపత్రిలో చికిత్స పొందుతున్న పైనికుల్ని కూడా కలిసి పరామర్శించారు.

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులుగూడ

- మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
- షాబాద్‌రాళ్లు (కఠినమైనవి మరియు మనుపైనవి)
- మొసైక్ అండ్ స్లేట్ టైల్,
- రంగుల ఫర్నీచరు

5-2-997 నిజాంషాహీరోడ్, హైదరాబాద్.

Saba.

నేడు, రేపు

సా॥ 2-0 గం॥

మ్యాట్నీ ఆటలు:

విశాఖ వారి:

దేవదాసు

(తెలుగు)

తా: బాగేశ్వరావు, పావిత్రి, లలిత, ఆర్. నాగేశ్వరావు.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

> "శమము దమము లేమి జనులకుహింసనొనర్చుఁ గాన ధరణినాథ వినుమహింస శమదమములు హృదయంబునకు నెప్పు నలవడంగఁ జేతయండ్రు బుధులు."
>
> — భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 జనవరి 1969

బుధ వారము

స్వర్గీయ శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ

—(0)—

మల్లంపల్లి సోమశేఖరశర్మగారు అస్తమించినారను వార్త విడుగువలె మీదపడినది. ఇటీవలనే వారు మాకుపంపిన ఒక సందేశములో ఆంధ్ర విశ్వవిద్యాలయమునుండిత్వరలోనే ఉద్యోగ విరమణ గావించనున్నామనియు, ఆ పిమ్మట హైదరాబాదు నగరములో స్థిరపడగలమనియు తెలిపినారు. పరిపక్వమైన శర్మగారి విజ్ఞానము ఆంధ్రావనికి ఉపయోగపడునట్లుగా యేదైన ఒకపథకమును రూపొందించవలెనని మేము కొందరు మిత్రులతో సమాలోచనలు జరిపి వారిరాకకై నిరీక్షించుచుంటిమి. ఈ పరిస్థితిలో వచ్చిన యీవార్త విద్యుదాఘాతమైనది.

సోమశేఖరశర్మగారినితెలుగు సీమకు పరిచయము చేయవలసిన ఆవశ్యకతలేదు. ఆంధ్రదేశ చరిత్ర పరిశోధకులలో ఆయన అగ్రగణ్యుడు. సాహిత్యము, చరిత్రపరిశోధన, సంస్కృతిరంగాలలో ఆయన గావించిన కృషి నిరుపమానమైనది. దక్షిణ దేశ చరిత్రపై ప్రామాణికమైన అభిప్రాయము నీయగలిగిన బహుకొద్దిమందిలో ఆయనకు ప్రత్యేకమైన స్థానముగలదు. శాసనపరిశోధకులలో ఆయన అద్వితీయుడు. ఇంతటి ప్రతిభావంతుడైన సోమశేఖరశర్మగారు రచించిన గ్రంథాలన్నియును మణిపూసలవంటివి. అయితే ప్రకటించిన గ్రంథాలకన్న అజ్ఞాతముగా అప్రకటితముగా నున్న సామగ్రి ఆయనవద్ద హెచ్చుగా నుండినది. ఆయన ప్రకటించిన గ్రంథాలలో ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర, ఆంధ్రవీరులు, అమరావతీ స్తూపము, రెడ్డిరాజులచరిత్ర మొదలైనవి అందరికి తెలిసినవే. తెలుగు భాషాసమితి, "తెలుగు సంస్కృతి" సంపుటాలకు ఆయన ప్రధాన సంపాదకుడుగా నుండినారు. ఆంగ్లాంధ్ర భాషలలో ఆయన రచించిన వ్యాసాలు యెన్నియోకలవు.

సోమశేఖరశర్మగారు సర్వవిధాల ఆదర్శపాత్రులైన పరిశోధకులు. స్వర్గీయ కొమర్రాజు వెంకటలక్ష్మణరావుగారిపోత్సాహమున ఆయనయీరంగములో ప్రవేశించిరి. తమ డెబ్బదిరెండు సంవత్సరాల జీవితములో అనేక చారిత్రకాంశములను ఆయన ప్రకటించియుండిరి. ఆంధ్రసాహిత్యములో సోమశేఖరశర్మగారి వచన రచన ప్రత్యేకమైనది; విశిష్టమైనది. సంస్కృతి, సౌజన్యములు సమ్మిళితమై మూర్తీభవించిన వ్యక్తి సోమశేఖరశర్మగారు. భవిష్యత్తులో అనేక సంవత్సరాలవరకు ఆయన స్థాయిని అందుకోగల చరిత్ర పరిశోధకులు ఆంధ్రదేశానికి లభించుట కష్టసాధ్యమని చెప్పినచో అతిశయోక్తి కాజాలదు. ఆ యమృతమూర్తి నిండుమనసు నవనీతసమానమైనది; వాక్కు మధురమైనది; అన్నిటికన్న మిన్నగా నూటికి నూరుపాళ్లు సజ్జనుడు సోమశేఖరశర్మగారు. ఈ యోగ్యత ప్రతిభావంతులందరిలో కనిపించునదికాదు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు సముచితముగా పేర్కొనినట్లు ఆంధ్రావని ఆయనను తగు విధముగా గౌరవించలేదనియే చెప్పవలసి యున్నది. ఆయన జీవితమంతయు కష్టాలతో గడచిపోయినది. అనారోగ్యము, ఆర్థిక బాధలు ఆయనను పీల్చి పిప్పిజేసినవి. జీవనోపాధి కొరకు ఉద్యోగము చేయవలసిన పరిస్థితి అవసానకాలము వరకు ఆయనకు తప్పలేదు. డిగ్రీలులేని పాండిత్యము వన్నెకు రానికాలాన పుట్టిన సోమశేఖరశర్మగారి విజ్ఞానప్రవాహము ఊటరక్షేత్ర వర్షోదకమైన దనియు, ఆయన అచ్ఛతర కమనీయశీల జోత్స్న అడవిగాచిన వెన్నెలయైనదనియు విశ్వనాథవారు చాలరోజుల క్రిందనే వ్రాసినారు. మొత్తముమీద "చాడీలకుముఖప్రశంసలకు, ఈర్ష్యలకు, కావలమైన ప్రపంచము సోమశేఖరశర్మగారిని సముచితముగా ఆదరించలేదు. అయితే యెన్నికష్టాలలో నున్నప్పటికిని ఆయననోటినుండి వరుషమైన వాక్కు వెలువడలేదు. సర్వదా ఆయన మోముపై చిరునవ్వు చిందులాడు చుండెడిది. సాహితీవేత్తలలో, చరిత్ర పరిశోధకులలో, విజ్ఞానులలో, మేధావులలో అజాతశత్రువు యెవరు అని ప్రశ్నించినచో నిస్సందేహముగా సోమశేఖరశర్మగారిని పేర్కొనవలసియుండును. శర్మగారివద్ద అప్రకటితముగా నున్న రచనలన్నియు ప్రకటించవలసిన బాధ్యత ఆంధ్రదేశముమీద కలదు. సాహిత్య సంస్థలు యీవిషయములో తమ కర్తవ్యమును సాలించవలసి యుండును.

శ్రీ శర్మగారి కీర్తి అజరామరమై యుండగలదు. సత్యాన్వేషణమే ఆయన పరిశోధన పరమలక్ష్యమై యుండెను. ఆయనతో సహవాసము గావించినవారు ఆయనను మరచిపోవుట సాధ్యముకాదు. శ్రీవిశ్వనాథవారు అన్నట్లు "కొదమతుమ్మెద రెక్కల గుస్తరించు, మీసముల నాపసన్న గంభీర ముఖము, మరచిపోలేము జన్మజన్మాలకైన" శర్మగారి కుటుంబానికి మాసానుభూతి తెలుపుకొనుచున్నాము. భగవంతుడు వారి ఆత్మకుశాంతిని ప్రసాదించవలెనని మా ప్రార్థన.

ఉస్మానియా సెనేటు ఎన్నికలు

కౌన్సిల్ నియోజకవర్గం నుండి శ్రీసిద్దారెడ్డి శ్రీ రాఘవాచారి ఎన్నిక

హైదరాబాద్, జనవరి 8

ఉస్మానియా యూనివర్సిటీ సెనేటుకు కౌన్సిల్ నియోజక వర్గము నుండి ప్రతిపక్షాలు బలపరిచిన అభ్యర్థిగా శ్రీ వి. పి. రాఘవాచారి, కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ శీలం సిద్దారెడ్డి ఎన్నికయినారు.

మొత్తము 78 ఓట్లుపోలయ్యాయి, ఒకఓటు చెల్లలేదు.

శ్రీ సిద్దారెడ్డికి 82 ఓట్లు, శ్రీ రాఘవాచారికి 34 ఓట్లు, పైఅన్నిసాలేగంకు 16 ఓటు వచ్చాయి.

విజయమో వీరస్వర్గమో

ఈ నినాదంతో ప్రతి గ్రామమూ చైతన్య స్ఫావితం కావాలని శ్రీమతి సదాలక్ష్మి

(మా.వి.)

మహబూబునగర్, జన 8

దేవాదాయ ధర్మాదాయమంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి మహబూబ్‌నగర్ విచ్చేసిన సందర్భములో స్థానిక రక్షణ కమిటీ ఆధ్వర్యమున ఈనెల 8 వ తేదీ మునిసిపల్ మైదానములో బహిరంగ సభ జరిగినది. మునిసిపల్ చైర్‌మన్ రక్షణకమిటీ అధ్యక్షులగు శ్రీ ఎస్. రంగయ్య మంత్రిణికి స్వాగతము చెప్పారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. శిద్దిలింగప్ప ఈదళపతి మాట్లాడుతూ చేటి అవాంతర పరిస్థితిలో ఈ జిల్లా ప్రజలు దేశంపట్ల తమ కర్తవ్యాన్ని పూర్తిచేసి రక్షణనిధికి ఉదారముగా విరాళాలు యివ్వాలని తెలుపుతూ మహబూబ్‌నగరం పట్టణంలో రక్షణనిధికి ఒక లక్షరూపాయలు సేకరించుటకై నిర్ణయించబడినట్లు తెలిపారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు కె. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ప్రజాస్వామిక దృక్పథముతోపురోగమించుచున్న మనదేశాన్ని చైనా రాక్షసి కబళింపవెంచి మనపై దురాక్రమణ సాగించినదని భారతీయ సంస్కృతికి విరుద్ధమయిన ఈ కమ్యూనిజవ్యాప్తిని అరికట్టుటకై విజయమో, వీరస్వర్గమో అనే నినాదంతో దేశంయావత్తూ ఒకే హృదయం కదిలిందని గత చరిత్రలో జర్మన్ నాజీజం చూపిన రాక్షసత్వాన్ని ఈనాడు చైనాజవలంబించుచున్నదని కావున యావత్ ప్రపంచం చైనా విధానాన్ని నిరసిస్తూ మనపట్ల సానుభూతి చూపుతున్నదనీ అన్నారు. ఈ విపత్కర పరిస్థితిలో ప్రతిపౌరుడు వీరుడుగా తయారయి అన్ని విధాల దేశరక్షణకు తోడ్పడి, యితరులను కూడా ప్రోత్సహించాలని తెలిపారు

తర్వాత మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి మాట్లాడుతూ వందేమాతరం అనే ప్రార్థన ఒకనాడు దేశద్రోహగీతముగా పరిగణింపబడి యెంతో మంది వీరులను ఉరికంబాలకు ఎక్కించినది. ఆ మహావీరుల నిస్వార్థ త్యాగఫలితముగా మనకు స్వాతంత్ర్యము లభించినది. ఎన్నో త్యాగాలతో సాధించుకొన్న ఈ స్వాతంత్ర్యము నిలబెట్టుకొనుటయే ఈనాడు దేశప్రజల కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామికముగా రాజ్యాంగమును నిర్మించుకొని అభివృద్ధి ప్రణాళిక ద్వారా పురోగమించుచున్న మన దేశముపై చైనాపిశాచి దురాక్రమణ సాగించినది. ఈ దురాక్రమణను ఎదుర్కొనుటకయి దేశవ్యాప్తముగా ఒక జ్యోతి మెరసినది ఆ మెరుపు ఫలితముగా రక్షణనిధికయి కనకవర్షము కురుస్తూ యున్నది. స్త్రీలు పురుషులు విద్యార్థులు వీరసాదా అందరూ రక్షణ నిధికి యథాశక్తి యిచ్చుట గమనార్హములని అన్నారు. నేటి అవాంతర పరిస్థితిలో మధ్యతరగతి కిందితరగతి వారు తప్ప ధనికవర్గము రక్షణనిధికి విరాళాలు యిచ్చుటలో ముందుకు రావటములేదని పంచాయతీల అధ్యక్షులు తమ ప్రాంతములోని సాహుకార్లను రక్షణనిధికయి ప్రోత్సహించాలెఅని అమెతో రారు. గ్రామీణ ప్రజలు నేటిస్థితి గమనించుటకయి విద్యావంతులు పల్లెవల్లెలో విజయమో వీరస్వర్గమో అను నినాదాన్ని వ్యాప్తి గావించాలె అని తెలిపారు. వీరులను వీరమాతలను గన్న మన దేశమున నున్న మనము త్యాగముతో ముందుకుసాగి చైరులనుఎదుర్కొనవలెనని అన్నారు.

రక్షణకమిటీ చెయిర్మన్ యస్. రంగయ్య మంత్రిణి శ్రీ సదాలక్ష్మికి పట్టణప్రజల పక్షమున వసూలయిన అయిదువేల రూపాయలు సమర్పించారు. తర్వాత సమావేశములోనున్న సాధారణ ప్రజలనుండి రెండువందల రూపాయలు రక్షణనిధికి వచ్చాయి.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో

స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయములో యీవేల 4వ తేదీన మంత్రిణి సదాలక్ష్మి వచ్చిన సందర్భములో కాంగ్రెసు కార్యకర్తల సమావేశము జరిగినది. జిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులు కియాశీల సభ్యులు యితర కార్యకర్తలు యీ సమావేశములో పాల్గొన్నారు. డి.సి.సి. అధ్యక్షులు కె. సిద్దిలింగప్ప మంత్రిణికి స్వాగతము చెప్పారు. శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ కార్యకర్తల సమావేశాలంటే నాకు యెంతో తృప్తి కాని కాంగ్రెసుసంస్థ భవిష్యత్తులో ఏలాంటి పరిణామాలకు దారితీయునో చెప్పలేమనీ ఈనాడు అధికారములో నున్న యీసంస్థ గౌరవ మర్యాదలు కార్యకర్తల కృషిపై ఆధారపడియున్నదనీ అన్నారు. జాతిపిత మహాత్ముడు ఆశించిన గ్రామ రాజ్యలక్ష్యముతో ఈనాడు అధికారవికేంద్రీకరణద్వారా గ్రామ పంచాయతీల వెలబెల్పు కు చ్చాము ని ఆ లక్ష్యాన్ని సాధించుటలో వెనుకంజ వేయుచున్నామని కార్యకర్తలు తమ కర్తవ్యాన్ని మరచి స్వార్థానికి దిగుటే కారణమని ఆమె హెచ్చరించారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కృషి

మహబూబునగరం జిల్లా గ్రామీణ కేంద్ర సహకార బ్యాంక్ గత 1961-62 సంవత్సరములలో 971 సహకార సంఘాలకు అప్పుగా 7080000 రూపాయలు యిచ్చినది. ఆ సంవత్సరములో యీ సంఘాలమంది తిరిగివసూలయిన ధనము 8449000 రూపాయలు ఒక దశాబ్దమునుండి బ్యాంక్‌కోశాధిపతిగా శ్రీ టి. శంకరరావు వకీలు కృషి చేస్తున్నారు. డిప్యూటీ రిజిస్ట్రార్ కురాబుల్ హుసేన్ కూడా జిల్లాలో సహకార సంఘాలపట్ల శ్రద్ధచూపుటవల్ల బ్యాంక్ దైనందిన కార్యక్రమాలు యెంతో అభివృద్ధిచెందినట్లు భావించబడుచున్నది.

శ్రమదానంతోనిర్మించిన విమానాశ్రయం

రక్షణనిధి కానుకగా మహారాష్ట్ర ముఖ్యమంత్రిచే స్వీకరణ

సాంగ్లి (మహారాష్ట్ర) జన 8

మహారాష్ట్ర స్టేట్‌కుచెందిన సాంగ్లి జిల్లా ప్రజలు శ్రమదానము ద్వారా యిక్కడికి ఆరుమైళ్ళ దూరంలోఉన్న కవలాపూర్‌లో నిర్మించిన విమానాశ్రయం జాతీయ రక్షణ నిధికి కానుకగా నిన్న స్వీకరించబడింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయములో కేంద్ర ప్రభుత్వం చిన్న విమాన స్థావరాన్ని యేర్పాటుచేసిన చోటనే ఇది నిర్మించబడినది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం.ఎస్. కన్నంవార్ కవలాపూర్ విమానాశ్రయాన్ని రక్షణనిధి కానుకగా నిన్న స్వీకరించారు.

మూడువేల అడుగుల పొడవు, అన్నిఅడుగుల వెడల్పేగల ఈ విమానాశ్రయం శ్రమదానము ద్వారా నిర్మించుటకు 18 రోజులు పట్టింది, సాంగ్లీజిల్లాలోని 40 గ్రామాలప్రజలు, విద్యార్థులు, భారత సేవక్ సమాజ్‌కు చెందిన వాలంటీర్‌లు, అధికారులు ఈ శ్రమదానంలో పాల్గొని రు. 60వేలు విలువచేయు పనిని పూర్తిచేశారు.

కవలాపూర్ విమానాశ్రయము రక్షణనిధికి కానుకగా స్వీకరించే సందర్భంలో జరిగిన సభలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ ప్రసంగిస్తూ ఈ విమానాశ్రయం నిర్మించుటకై శ్రమదానంచేసిన వారిని అభినందిస్తూ రాష్ట్రంలోని యితరప్రాంతముల వారికి ఇది ఆదర్శప్రాయము కాగలదన్నారు.

ఆగిపోయిన రెండు ప్రసార ఉపగ్రహాలు

మళ్ళీ పనిచేయించబడిన వైనం

వాషింగ్టన్, జన 8

పనిచేయటం, ఆగిపోయిన రెండు అమెరికన్ ప్రసార ఉపగ్రహాలు మళ్ళీ వాలుగుదిరాలమంది పనిచేయటము ప్రారంభించి, అట్లాంటిక్ మహాసముద్రానికిద్దరినుంచి అద్దరిదేశాలకు టెలివిజన్ ప్రసారాలను రిలే చేసినది.

వీటిలో ఒకటి "టెల్ స్టార్" ఉపగ్రహం. ఇది నవంబరు 28 మంచి, రేడియోమన్ కాకిడికి దెబ్బతిని పనిచేయటం మానివేసింది దానిని శాస్త్రవేత్తలు సంకేతాలద్వారా మరమ్మతు చేసి, మళ్ళీ అమెరికా, పశ్చిమఐరోపాదేశాలమధ్య టెలివిజన్ ప్రసారాలనుఅప్పటికప్పుడుప్రత్యక్షంగా రిలేచేయించారు

రెండవది "రిలే" ఉపగ్రహం. ఇది డిసెంబరు 18 వ అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. కాని బ్యాటరీల బలహీనత కారణంగా మొదటినుంచి పనిచేయలేదు. ఇప్పుడు దీనికూడా సరిచేయగా ఒక పరీక్ష ప్రసారాన్ని అమెరికాలో యాండవర్ (మేన్ రాష్ట్రం) కేంద్రం, ఫ్రాన్సులోని ప్లెమూర్-బార్టు కేంద్రాలమధ్య రిలే చేయగల్గింది

రిలే ఉపగ్రహము అట్లాంటిక్ తీరమునుంచి అవలికి జయప్రదముగా ప్రసారాలు అందించగల్గటము ఇదే తొలిసారి. కాగా టెల్ స్టార్ ఇది వరకే 47 ప్రసారాలు అందించింది. ఇది 48 వ ప్రసారం.

నాసాసంస్థ (అమెరికన్ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ ఎడ్మినిస్ట్రేషన్స్) వీటినిగురించి చెబుతూ "రిలే" ఉపగ్రహం ఒకనమూనా టి.వి. ప్రసారాన్ని యాండర్ కేంద్రంనుంచి స్వీకరించి 15 నిమిషాలపాటు తిప్పిపంపిందనీ ఇందులో "మూడు నిమిషాలపాటు, ఫ్రాన్సులోని కేంద్రముకూడా ఈ ప్రసారాన్ని స్పష్టముగా అందుకొన్నది అనే, ఈ పరీక్ష జరిగినప్పుడు "రిలే" ఉపగ్రహం భూమిచుట్టూ తన 139 వ ప్రదక్షిణచేస్తూ అట్లాంటిక్ మీద 5,600 కిలోమీటర్ల ఎత్తులో వెళ్ళుతున్నదని తెల్పింది.

రిలేతో మరికొన్ని పరీక్షలుచేసిన తరువాతగాని, దీనిద్వారా అమెరికా ఐరోపాలమధ్య టెలివిజన్ ప్రసారాలు అమెరికా లాటిన్ అమెరికా దేశాల మధ్య టెలిఫోను సంభాషణలు జరపదని ఒక ప్రతినిధి చెప్పారు.

ఈ ఉపగ్రహం మౌనముగా ఉన్న మూడువారాల కాలములోను దాని పౌర విద్యుద్ఘటాలు బాగా బలపడినట్లున్నది.

ఇక, టెల్ స్టార్ ఉపగ్రహము పునర్జన్మను సంతరించుకొన్న తరువాత న్యూయార్కునుంచి 11 నిమిషాల పాటు టెలివిజను ప్రసారాన్ని రిలే చేసింది. ఈ కార్యక్రమములో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహము ఎందుకు మూగపోయింది, దానిని తామురిమళ్ళీ ఎట్లా పనిచేయించింది, వివరించారు అప్పుడు ఫ్రెంచి, బ్రిటిషు కేంద్రాలు అమెరికన్ శాస్త్రవేత్తల విజయానికి వారికి తమ అభినందనలను ఈ టెల్ స్టార్ ద్వారా ప్రసారముచేసినవి.

"ఈ సారి ప్రసారములోకూడా చిత్రాలు వెనుకట తప్పక్షముగా కనుపించినవి" అని గూన్ పాల్ డౌన్‌లోని బ్రిటిషు పోస్టాఫీసు కేంద్రానికి చెందిన శ్రీ ఎ. హెచ్. మంఫర్డు అన్నారు. అమెరికాలోకూడాఅటువంటివచ్చిన ప్రసారాలుస్పష్టముగాఉన్నవి

వచ్చే యేడాది పన్నుల విధానానికి ప్రాతిపదిక

మూడు అంశాలను పేర్కొంటూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జన 8

అదనపు ఆదాయావకాశాలను, అవసరమైనచో పన్నుల భారాన్ని తగ్గించడాన్ని, అమ్మకం పన్ను రేషనలైజేషన్‌ను దృష్టిలో ఉంచుకొని రానున్న ఆర్థిక సంవత్సరానికి పన్నుల వ్యవస్థ తయారు చేయబడుతుందని రాష్ట్రార్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

అమ్మకం పన్ను వర్ధతిని రేషనలైజ్ చేయడానికి ప్రభుత్వం లోకవాధన్ నివేదికకై ఎదురుచూస్తున్నట్లాయన పేర్కొన్నారు. ఈ నివేదిక ఫిబ్రవరి మొదటి వారంలో అందగలదట. డా॥ లోకవాధన్ అమ్మకం పన్ను వ్యవహారాల నివేదిక తయ్యారికై రాయలసీమ, నెల్లూరు, తెలంగాణాల్లో పర్యటన పూర్తి చేశారని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఇంకా అయన కోస్తా జిల్లాలలో పర్యటించాలి.

వచ్చే యేడాది ప్రణాళికా పథకాల క్రింద 50 కోట్లువ్యయపరచాల్సి ఉందనీ చివరకు 54 లేదా 55 కోట్లు ఖర్చుపెట్టవలసి రావచ్చునని ఇందుకే కేంద్రంనుండి 28 కోట్లు సహాయం రాగలదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ప్రణాళికా వ్యయాన్ని తగ్గించే ప్రసక్తేలేదు

జరిగితే కొన్ని ప్రాజెక్టుల్ని పోయిదా వేయడమేజర్గుతుందని శ్రీ నందా

అహ్మదాబాద్, జన 8

ప్రణాళికా వ్యయాన్ని తగ్గించి తద్వారా మిగిలే మొత్తాలను దేశరక్షణ కార్యకలాపాలకు వినియోగించాలన్న వ్యాఖ్యానాలను కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా చవుకపారు వ్యాఖ్యానాలని తోసిపుచ్చారు.

ఆయన విలేఖరులతోమాట్లాడుతూ ప్రణాళికలో కోత ఉండబోదని ప్రకటించారు. యుద్ధానికి డబ్బు అక్కరలేదు ఉక్కు, సూదివంటి సరుకులు కావాలి. ప్రణాళిక ఉద్దేశం వాటిఉత్పత్తిని అధికంచేయడమేనని శ్రీ నందా వివరించారు.

కేంద్ర ప్రణాళికలోని 80 శాతం వ్యయం రక్షణ కృషిని పటిష్టముచేసే ప్రాజెక్టులకే వినియోగపడుతుందని ఆయన ప్రస్తావించారు.

ఇక ఇప్పుడేమయినా మార్పులు అవసరమయితే రెండో స్థాయి ప్రాజెక్టుల్ని కొన్నింటిని వాయిదా వేసుకోవడం తప్ప మరేమీలేదనీ దేశములో పేద్దపుపనిటికళ్ళని పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరంఉందనీ శ్రీ నందా అన్నారు.

పరారీతత్వం పనికిరాదు

దేశ యువతకు రాష్ట్రపతి పిలుపు

పాట్నా, జనవరి 8

భారత దేశం యితర దేశాలతో వ్యవహరించే సమయంలోవిధాగా సమాన్యమ్ మార్గాన్నే అనుసరించాలనీ అయితే యీ విషయంలో తన కృషి ఫలించని పక్షంలో మార్గాంతరం లేక బల ప్రయోగంద్వారా నైనా శత్రువు నెదుర్కొనుటకు సంసిద్ధం కావాలనీ రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణ నిన్న యిక్కడ చెప్పారు.

బీహార్‌లో ప్రధాన కళాశాలగా పేర్కొనబడే పాట్నా కళాశాల శతాబ్ద్యుత్సవాలకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అధ్యక్షత వహిస్తూ యుద్ధరంగం నుంచి వీరుపులాగా పారిపోయేమనస్తత్వం మీలో ఉండకూడదని యువతీయువకులకు హితవు చెప్పారు. ఆయన తమ ప్రసంగంలో పైనా పేరు పుచ్చుకోకుండానే గ్రామదానమునుగూడ చర్యలలో ఒకటిగా అంగీకరించారు.

స్వల్ప విషయమైనకులతత్వంపై దేశంలో సాగుతున్న పోరాటపుతీరును పేర్కొంటూ రాష్ట్రపతి తమ విచారాన్ని వెల్లడించారు. దేశం స్వతంత్రం కాకముందు విదేశీ పాలకులు రాష్ట్రీయకుల తత్వాల ప్రాతిపదికపై మనలను పరిపాలించారని వీటిదృష్ట్యా మనలో యేర్పడ్డ భేదాభిప్రాయాలను విస్మరించి నేడు మనమంతా భారతీయులమేనన్న భావంతో వ్యవహరించట మవసరమున్నదన్నారాయన.

జాతీయత అభరువదమన్నమాటలో తమకు విశ్వాసము లేదని రాష్ట్రపతి స్పష్టం చేస్తూ మానవజాతిని పటిష్టము చేయుటకే మనము కృషి చేస్తున్నట్లు తాము విశ్వసిస్తున్నామన్నారాయన. మనమునజాతీయతాదార్ఢ్యం, దాని సుస్థిరతమ మనము విధిగా పరిరక్షించుకోవాలన్నారు.

వాస్తవిక ప్రజాస్వామ్య వ్యవస్థను గురించి రాష్ట్రపతి వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో సాంఘికన్యాయానికి స్థానముండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ మీ సమాజంలో అదిమీకు గోచరించకపోతే అదినిజమయిన ప్రజాస్వామ్య వ్యవస్థ కాదన్నారు.

భారతీయ నృత్య కళా మందిర్ ఆడిటోరియం

నిన్న యిక్కడ భారతీయ నృత్య కళా మందిర్‌కు చెందిన మూతన ఆడిటోరియాన్ని ప్రారంభిస్తూ మానవ జీవితంలో కళ ఒక ప్రత్యేక భాగమై వున్నదన్న అభిప్రాయాన్ని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు వెల్లడించారు. ఆడిటోరియం ప్రారంభోత్సవానికి ముందు కళాశ్రీమందిర్ వ్యవస్థాపక డైరెక్టర్ శ్రీహరి ఉప్పల్ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు బీహార్ జానపద నృత్యాలు, మొదలయినవాటికి సంబంధించిన నివేదికసమర్పించారు

శ్రీ వెంకటయ్యమృతి

బోధన్ సుగర్ ఫ్యాక్టరీ లిట్ జనరల్ మేనేజర్

హైదరాబాదు, జనవరి 8

బోధన్‌లోని నిజాం సుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ వెంకటయ్య యీ ఉదయం పీకింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చనిపోయారు. గత అక్టోబరు నుండి ఆయన ఆస్త్మాతో బాధపడుతూ ఉన్నారు. ఆయన వయస్సు 63 సంవత్సరాలు. భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, వృద్ధురాలైనతల్లి ఆయనకు ఉన్నారు.

శవాన్ని అంత్యక్రియలకై స్వస్థలమయిన మార్కాపురం (గుంటూరు జిల్లా) తీసుకు వెళ్ళారు.

శ్రీ వెంకటయ్య మరణవార్త విన గానే ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విఠలరావు రక్కాల్కర్ ఇతర అధికారులు గాంధీ ఆసుపత్రికి వెళ్ళి తోడ్పాటునిచ్చి వచ్చారు.

చిన్న మొత్తాల పొదుపు ద్వారా 80 లక్షలు వసూలు

బొంబాయి, జన 8

వచ్చే మార్చి ఆఖరులోగా చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారా 80 లక్షలకు పైగా సేకరించడానికి వర్ధణి, నాందేడు, ఉస్మానాబాద్ ప్రజలు నిర్ణయించారు.

ఈ నగరాలలో జరిగిన సభలందు ప్రజలు తమ నిర్ణయాన్ని మహారాష్ట్ర పొదుపుఉద్యమ వ్యవహారాల మంత్రి శ్రీ హోమీ జె. హెచ్. తలయార్ ఖాన్‌కు తెలియజేశారు.

నాందేడు శిబిరములో 4 ల

అత్యవసర పరిస్థితిలో పత్రికా స్వాతంత్ర్యం

ప్రజాక్షేమానికి సంబంధించిన అన్ని విషయాలూ కూడా ప్రజలందరికీ తెలియాలి. అచ్చు యంత్రాల మూలంగా, యితర సాధనాల ద్వారా అటువంటి విషయాలు తెలుసుకోడం ఒకరికొకరు తెలియ జెప్పుకోగలగడం- మనకున్న స్వాతంత్ర్యాలలో ఒకటి. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛలలో ఒకటి ఆ విధంగా అందరి క్షేమానికీ సంబంధించిన అంశాలు ప్రజలకు తెలియజెప్పడంలో పత్రికలు, వారమాన పత్రికలూ మొదలైన వాటికి విశిష్టమైన పాత్రవుంది. ఏ సమస్యకైనా వున్న పూర్వాపరాలు కూలంకషంగా గ్రహించగలిగినప్పుడే దాని మంచి చెడ్డలు తెలుసుకోగలిగినప్పుడే ప్రజలు సమగ్రమైన ఒక అభిప్రాయానికి రావడానికి సావకాశం అవుతుంది. అటువంటప్పుడే ఆ ధారపూర్వకమైన అభిప్రాయం- సమాజమైన అభిప్రాయం- ఏర్పడడానికి అవకాశం వుంటుంది. అందుకే మన దేశంలో వాక్స్వాతంత్ర్యంతోబాటు పత్రికా స్వాతంత్ర్యంకూడా ప్రాణతుల్యంగా చూసుకుంటూ వుంటాం. బారిస్ నగరంలోవున్న అంతర్జాతీయ పత్రికా సంస్థ నియంత్రణాధికారి శ్రీరోబర్ట్ రికెట్ మొన్న ఒక మాట అన్నారు. పత్రికా స్వాతంత్ర్యం అంటే ప్రాణప్రదంగా పరిగణించేవారికి 1962 వ సంవత్సరం చాలా గడ్డు సంవత్సరం అయిందీన్నారాయన. ఉన్న నిజం చెప్పడానికి సాహసించిన పత్రికాసంపాదకులనూ, ప్రచురణ కర్తలనూ చాలా ప్రపంచ దేశాలలో ఎదిరించడమో పదవీభ్రష్టులను చేయడమో అయిందన్నారాయన.

అటువంటి పరిస్థితులలో మన దేశంలో పత్రికా స్వాతంత్ర్యం మాటేమిటి? మరీ దగ్గరగా వుండడంవల్ల మనం ఆ విషయంలో తీర్పు చెప్పలేకపోవచ్చు. మన ప్రపంచంలోని మంచి చెడ్డలు మనం వీగుతీసి చెప్పలేకపోవచ్చు. అందువల్ల ఆ రిజాక్ లోని అంతర్జాతీయ పత్రికా సంస్థ మన దేశంలో పత్రికా స్వాతంత్ర్యం గురించి ఏమన్నదీ విందాం, ఎన్నో యితర దేశాలలో పరిస్థితి అధ్వాన్నం అయిపోయిన ఆ 1962 వ సంవత్సరంలోనే మన దేశంలో పత్రికా స్వాతంత్ర్యం మొక్కవోకుండా అంతకుపూర్వం సంచివున్న ఉత్కృష్ట సాంప్రదాయాలు నిలబెట్టడం అయిందన్నారు శ్రీ రికెట్. అటువంటి స్వాతంత్ర్యం అంటే ఎంతో ప్రియంగా చూసుకుంటూ ప్రాణప్రదంగా రక్షించే భారత ప్రజలు ఏకైక నాయకుడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూనే విమర్శించగలిగేటంత నిరాఘాటంగా కూడా కొనసాగింది పత్రికా స్వాతంత్ర్యమున్నాడు అంతర్జాతీయ పత్రికా సంస్థ నియంత్రణాధికారి నైనా దౌర్జన్య ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులతోఏమన్నా మారిందా యీ ధోరణి? అదుర్దాక్రమణ సాగిన రోజుల్లోజాతి అంత అట్టుడికిపోయినట్టు ఆగ్రహ పరవశం అయినప్పుడుకూడా భారత దేశంలో పత్రికలు స్వతంత్రంగా పక్షపాతరహితంగానే వున్నాయి అన్నారు శ్రీ రికెట్. అవిపత్కర పరిస్థితిలో ఏ అవాంతరాలు వచ్చిన దేశ స్వాతంత్ర్య రక్షణకు ఎటువంటి త్యాగాలు అవసరమైనాగాని పత్రికల నోళ్ళు మూతపడ్డం జరగలేదు. వాటిల్లో వాగ్వివాదాలూ, విమర్శలూ అణిచివేయడానికి ప్రయత్నం జరగలేదు. వార్తలలోగాని, విమర్శలలోగాని నైనా విధ్యానిషేధం మాత్రమూ లోపం రాలేదు మన ప్రజాస్వామిక వ్యవస్థలో ఏదో ఒకటి అమ్మలో విరిచి బోవడగాని లేదు. అంత అవసర సమయం అయినా ఎవరి యిష్టం వచ్చిన పత్రికలు వారు [illegible] ఎటువంటి విపరీతాభిప్రాయాలైనా తీవ్రవిమర్శలైనా ప్రకటించ, స్వేచ్ఛగా ప్రకటించవచ్చు.

శ్రీ రికెట్ తమ వార్షిక నివేదికలో వివిధ ప్రపంచ దేశాలలో పత్రికల పరిస్థితి ఒక్కసారిసింహావలోకనచేశారు దక్షిణ అమెరికా దేశాలలో చాలా భాగం యిది వరకు మల్లేనే యీ 1962 వ సంవత్సరంలో కూడా భిన్న అభిప్రాయాలూ విభిన్న దృక్పథాలూ తెలుసుకోగలిగే భాగ్యం ఏ కొద్దిమందికి అదృష్టవంతులకో మాత్రమే వరమితమైవుంది- అన్నారాయన పాకిస్తాన్ సంగతి కూడా ప్రస్తావించారు శ్రీ రికెట్. పాకిస్తాన్‌లో కేంద్ర ప్రభుత్వాన్నిగాని విమర్శించడానికిపూనుకొనినపత్రికాసంపాదకులు అడపాతడపా కొందరున్నా, వారు దాని ఫలితం అనుభవించి తీరారు. పలువిధాల ప్రతీకారాలకు గురైపోయారు- అన్నారు అంతర్జాతీయ పత్రికా సంస్థ నియంత్రణాధికారి శ్రీ రికెట్.

అంటే మీటిన్నమాట చెప్పకేతుల్లో వుండేటట్టు చేసుకోడానికి పత్రికలను ఆదరించడం- చిదరించడం అణగద్రొక్కడం- అదే జరిగింది చాలా ప్రపంచ దేశాలలో మన దేశంలో మాత్రం- శ్రీ రికెట్ చెప్పినట్లు పత్రికలకు పరిపూర్ణ స్వాతంత్ర్యం వుంది. ఆస్వాతంత్ర్యాన్ని మనం అమూల్యంగా చూసుకుంటాం అయితే స్వాతంత్ర్యం అంటేబాధ్యతలేనిపదార్థం అని అర్థం కాదు. తప్పనుసైతం చేయకూడని నేరలంకత కొద్ది ఏదీ వ్రాయకపోవడం- ఆదేమన పత్రికల స్వాతంత్ర్యానికి అర్థం వ్యక్తి నిందకీఅవినీతికీ విశృంఖలత్వానికీ సంబంధించిన మామూలు వాసనాలు మన పత్రికలు కూడా కిరసనాపహిస్తాయి. అప్పుడప్పుడు మన పత్రికలు తీవ్రంగా విమర్శిస్తాయి. ఆగ్రహంలో నిప్పులు చెరుగుతాయి. అయితే ఆ విమర్శ పదునూ ఆ ఆగ్రహంతీక్షణతా కూడా అదుపుకు దగ్గట్టు-అవసరానికి సరిపడ్డట్టుగానే పుంటాయి. పాత్రికేయుదన్న వాడి కళ్ళు ఎంత తీక్షణంగా చూడవలసి వచ్చినా అవకతవక విషయంలపలు కనిపించనంత గూడ్డిగా కూడదు. అటువంటి మన పత్రికల వాటి ప్రామాణ్యతే-బాధ్యతాయుత ప్రవర్తనే-ప్రపంచ దేశాలమన్నలందుకోడానికి కారణం అయింది. చాలా దేశాలలో పత్రికా స్వాతంత్ర్యానికి గ్రహణకాలం అనుకున్న 1962 వ సంవత్సరంలో కూడా భారత దేశం పత్రికా స్వాతంత్ర్య సంప్రదాయాలకు భంగం లేకుండా పోషించుకుందని అంతర్జాతీయ పత్రికా సంస్థ నియంత్రణాధికారి నోటనే ప్రశంసా వాక్యాలు పలికించగలిగింది.

—....—

భూకంపాలగురించి పరిశోధనలు

మాస్కో, జనవరి 8

సోవియట్ దేశానికి చెందిన కొందరు భూగర్భ శాస్త్రజ్ఞులు భూకంపాలను గురించి తెలుసుకోటానికి ఒక సరికొత్త యంత్రాన్ని రూపొందించారు.

కాకసస్ తీరం, పామిర్స్, టియాన్ షాన్ మొదలైన విభిన్నమైనప్రదేశాలలో యీ యంత్రంతో జరిపిన పరిశోధనలు యీ ప్రాంతాలన్నిటిలోని భూకంపాలు వైఖరి ఒకే విధంగా వున్నదని తెలియజేస్తున్నాయి.

ఈ యంత్రంతో వివిధ భూకంప ప్రాంతాల్లో పరిశోధనలను జరుపడానికి సోవియట్ విజ్ఞానశాస్త్రవేత్తలు తయారవుతున్నారు.

చెత్తనుంచి విద్యుచ్ఛక్తి

గ్రామాలలో సౌకర్యానికి చిన్నచిన్న విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాలు

కొయ్య, మానె, జలశక్తి, అణుశక్తి వంటివాటితో పనిచేసే యంత్రాలు మామూలుగా విద్యుచ్ఛక్తిని తయారు చేస్తవి. మరి గాంబియాలో ఒకతమాషా జరుగుతూంది ఇప్పుడు. బకాడీలు పండించే కన్నకుడొకడు బకాడీ జల మీదిపాట్టుమ చాల్చి 760 కిలోవాట్ల విద్యుదుత్పాదక యంత్రాన్ని నడుపుతున్నాడు. ఆ యంత్రాన్ని బ్రిటిష్ సంస్థఒకటి తయారు చేసింది.

టర్బైన్లను నడిపే బాయిలర్లకు ఈనాడు ఏచెత్తనైనా ఇంధనంగా వేయవచ్చు-కాకపోతే సరిపోయేటంత చెత్త ఉండాలి. అమాటకొస్తే రూపాయల నోట్లు చాలాఉండి మీకు మొహం మొత్తం దనుకోండి-వాటిని కాల్చి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చు. బ్యాంకుఆఫ్ ఇంగ్లండు వద్ద మిగిలిపోయిన పాత పౌండునోట్లను లండన్‌లోని బాటర్‌సీ విద్యుచ్ఛక్తి కేంద్రములో ఇంధనంగా వేస్తున్నారు.

చాలా మంది కర్షకులవలెనే గాంబియా రైతుకూడా చెత్తనుంచి డబ్బుచేసే ఉపాయం కనిపెట్టారు. చాలాఖర్చు పెడితేగాని లభించదని ఇటీవలి సంవత్సరాల వరకూ భావించిన విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పాటు చేసుకున్నాడు.

అడవులలో, క్షేత్రాలలో, కోటలలో కర్మాగారాలలో ఉపయోగించడానికి లాయక్‌గా ఉండే విద్యుచ్ఛక్తి ఉత్పత్తియంత్రాలు-చిన్నచిన్న వాటిని రూపొందించడంవల్ల పైన వివరించినట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలుగుతున్నారు.

సుడాన్, టాంగనీకాలలో పత్తి గింజలను బాయిలర్లకు ఇంధనాలుగా వాడుతున్నారు. తూర్పు ఆఫ్రికాలో ఒక తేయాకుతోటలోని చెత్తతో 50 కిలోవాట్ల విద్యుదుత్పత్తియంత్రాన్ని నడుపుతున్నారు. ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లలో చెరకుపిప్పిని ఇంధనముగా ఉపయోగించుతున్నారు.

ఈ యంత్రాలను వాడే చెరిటరీలలో చాలాభాగం బొగ్గు గనులకూ, మానెబావులకూ దూరంగా ఉన్నవి. వాటిని సప్లయ్ చెయ్యాలంటే చాలా ఖర్చవుతుంది. కానీ ఒకవిద్యుత్ కేంద్రం నుంచి తీగెల ద్వారా విద్యుచ్ఛక్తి సప్లయ్‌చేద్దామంటే అందుకూ చాలా ఖర్చవుతుంది.

ఆయా దేశాలలోని వనరులతోనే విద్యుచ్ఛక్తిని తయారు చెయ్యాలి. విద్యుచ్ఛక్తి లేకపోతే వ్యవసాయం సాధ్యంకాదు ఆదేశాలలో అందుకు బ్రిటిష్ ఇంజనీర్లు సహాయపడుతున్నారు. (ఎఫ్.విట్ క్లార్క్)



(1) రాష్ట్ర ముఖ్యమంత్రి గతవెల 24న గుంటూరు జిల్లాలో ఒక వృద్ధ మహిళవద్దనుంచి రక్షణనిధికి విరాళంగా బంగారుగాజులను స్వీకరిస్తున్నప్పటి చిత్రం.

(2) గుంటూరు జిల్లా నర్సరావుపేట పౌరులు గతవెల 25 న ముఖ్యమంత్రికి రక్షణనిధికి విరాళం సమర్పిస్తున్నప్పటి దృశ్యం.

(3) గుంటూరు కలెక్టర్ ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డికి రక్షణనిధి విరాళము అందజేస్తున్న చిత్రం.

రక్షణఅవసరాలకు గరిష్ఠ ఉత్పత్తి సాధన

వర్తకులు పారిశ్రామికుల హామీ

రక్షణ కృషికి హృదయపూర్వకంగా తోడ్పడగలమని దేశంలోని వ్యాపార సంస్థలు హామీ యిచ్చాయి ఈ విషమ ఘట్టంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాణిజ్య వర్గాలను ఉద్బోధిస్తూ ప్రచారం కొనసాగించడానికి భారత వాణిజ్య పారిశ్రామిక మండళ్ళ సమాఖ్య నిర్ణయించింది.

సరుకులను వుత్పత్తి చేసే వివిధ సంస్థలూ రక్షణ అవసరాల దృష్ట్యా తమ ఫ్యాక్టరీలలో వుత్పత్తులను పెంపొందించడానికి నిర్ణయించుకున్నాయి దేశంలోని 22 ఉన్ని దుస్తుల వుత్పత్తి మిల్లులూ సాయుధ దళాల అవసరమైన ఉన్ని దుస్తులను తయారు చేయడానికి కంకణం కట్టుకున్నాయి.

జవుళి పరిశ్రమ శాలలూ ఫ్యాక్టరీలలో యిందు నిమిత్తం అదనపుమగ్గాలను నెలకొల్పుతున్నారు. మోటారు కార్ల పరిశ్రమవారు తమ ఉత్పత్తి సామర్థ్యంలో కొంత భాగాన్ని రక్షణావసరాల శాలూకు ఉత్పత్తులకు కేటాయించడానికి అంగీకరించారు.

ఉత్పత్తుల పెంపుదల కృషి

యుద్ధ కాలపు ఆర్థిక వ్యవస్థకుగాను వాణిజ్య సంస్థలన్నీ ఉత్పత్తి కార్యక్రమాలను పెంపొందిస్తున్నాయి, ఆంధ్ర ప్రదేశ్‌లో ఉత్పత్తులు ఈ అత్యవసర పరిస్థితిలో బాగా పెంపొందాయి. పింప్రీలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ 1962 నవంబరులో 5.51 మిలియన్ల మెగా యూనిట్ల పెన్సిలిన్‌ను ఉత్పత్తి చేసి కొత్త రికార్డును సాధించింది. 1961 జనవరిలో ఈ ఫ్యాక్టరీ స్థాపించిన రికార్డు మొత్తం కంటె యిది పది రెట్లు ఎక్కువ. గరిష్ఠ ఉత్పత్తులను సాధించడానికి కార్మికులు కలవు రోజులలో కూడా సంతోషంగా పని చేస్తున్నారు. ప్రాణ రక్షణకుపయోగించే యితర మందుల వుత్పత్తిని కూడ పెంపొందించారు. ఉత్పత్తి కార్యక్రమాన్ని విస్తరింప చేయడానికి ఒక రేడియో కంపెనీకూడ నిర్ణయం చేసుకున్నది.

అత్యవసర వస్తువుల వుత్పత్తిని పెంపొందించాలని అనేక పారిశ్రామిక సంస్థలు నిర్ణయించాయి. ఇనుము ఉక్కు పరిశ్రమవారు కూడ ప్రత్యేకరకం ఉక్కు వుత్పత్తిని పెంపొందిస్తున్నారు. అనేక వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తి ఫ్యాక్టరీలను ప్రభుత్వపరం చేయడానికి ముందుకు వస్తున్నాయి. భారత రసాయనిక సరుకుల వుత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు మార్గదర్శకత్వం వహించి తన ఫ్యాక్టరీని ప్రభుత్వానికి అప్పగించడమే గాక సభ్యులందరూ తనమార్గాన్ని అనుసరించాలని కోరారు.

ప్రభుత్వ సహాయం

చిన్నతరహా ఉత్పత్తిదార్లు కూడ జాతీయ రక్షణ కృషి విషయంలో వెనకపడడం లేదు చిన్నతరహా పరిశ్రమలలో ఉత్పత్తులను పెంపొందించి ప్రభుత్వానికి సహాయపడగలమని నాగపూర్‌లోని చిన్న తరహా పారిశ్రామికులు తమ నిర్ణయాన్ని వెల్లడించారు. అవాంతర పరిస్థితి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వము, వ్యాపారులుచేరోడు వాడోడుగా పని చేస్తున్నారు.

ధరల స్థిరీకరణ

ధరలను పెంచబోమని దేశంలోని వ్యాపార సంస్థలన్నీ హామీయిచ్చాయి. ఈ అత్యవసర పరిస్థితిలో కొన్ని వస్తువుల ధరలు తగ్గిపోయాయి ధరలను పెంచక పోవడమేగాక, అత్యవసర పరిస్థితి కాలములో లాభాలు కూడ తీసుకోమని తెలుపుతూ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్‌కు దేశంలోని అనేక పోట్ల నుంచి వర్తకుల వద్దనుంచి తంతి వార్తలు వస్తున్నాయి.

రక్షణ నిధికి విరాళాలు

పారిశ్రామికులు జాతీయ రక్షణ నిధికి విరివిగా విరాళాలు కూడ యిస్తున్నారు. బిర్లా వర్గం 50 లక్షల రూపాయలు, టాటా వర్గం 80 లక్షలూ, బర్మాషెల్ చమురు కంపెనీ 20 లక్షలూ శరభాయ్ వర్గం 19 లక్షలు, ఎస్సో 10 లక్షల రూపాయల విరాళాలను ప్రకటించాయి.

పారిశ్రామిక శాంతి

అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక శాంతిని పాటిస్తామని న్యూఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమావేశం హామీ యిచ్చింది. భారత వాణిజ్య పారిశ్రామిక మండళ్ళ సమాఖ్య, అఖిలభారత యజమానుల సమాఖ్య, పారిశ్రామిక యజమానుల అఖిలభారత సంస్థ, అఖిలభారత ఉత్పత్తి దార్ల సంస్థ భారత జాతీయ కేంద్ర యూనియను కాంగ్రెసు, హిందుస్థాన్ మజ్దూర్ సభ, సంయుక్త కేంద్ర యూనియను కాంగ్రెసు ప్రతినిధులు ఆ సమావేశంలో పాల్గొన్నారు, సరుకుల ఉత్పత్తి సర్వీసుల నిర్వహణలో జాప్యంగానీ వాటిని నిలిపి వేయడంగాని జరగదని యజమానులూ, కార్మికులూనిర్ణయించుకున్నారు.

మార్మగోవాలోని రేవు కార్మికులు, రైల్వే కార్మికులు సుమారు 7,000 మంది ప్రస్తుతం అక్టోబరులో సమ్మె ప్రారంభిస్తామన్నారు. కాని ప్రధాన మంత్రి విజ్ఞప్తి పై వారు ఆ ప్రయత్నం విరమించుకున్నారు.

ఈ అత్యవసర సమయంలో పత్రికలు, పారిశ్రామికులు రక్షణ కృషికి విశేషంగా తోడ్పడుతున్నారు.

—....—

మద్రాసులో సున్నితమైన విద్యుత్ పరికరాల ఉత్పత్తి

మద్రాసు, జనవరి 8

మద్రాస్ లోని కర్మాగారంలో సున్నితమైన విద్యుత్ పరికరాలను తయారుచేయనున్నట్టు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ప్రకటించడంతో ఇంజనీరింగ్ పరిశ్రమలో భారతదేశము స్వయం సమృద్ధిని సాధించుకున్నదని వ్యక్తమవుతున్నది. ఈకర్మాగారంలో కంట్రోల్ పానెల్స్ తయారుచేస్తారు. మద్రాస్ శివార్లలో 27 ఎకరాలలో ఉన్న కర్మాగారంలో-కర్మాగారం ఏర్పడి అయిదు సంవత్సరాలైనది. తక్కువ వోల్టేజ్‌ఫ్యూజ్ గేర్‌లను తయారుచేసే వారు పారంభంలో పరిశ్రమలలో అట్టి ఫ్యూజ్‌గేర్‌ల గిరాకీ ఎక్కువై 1960లో ఉత్పత్తి నాలుగింతలు పెరిగింది.

మద్రాస్ కర్మాగారంలోని 600 మంది పనివారిలో కొంతమంది సీనియర్ ఇంజనీర్లుతప్ప మిగతా అందరూ భారతీయులే 45 మంది స్త్రీలు. యీ కర్మాగారంలో ఇప్పుడు తయారవుతున్న పరికరాలు బ్రిటన్‌లోని ఇండస్ట్రియల్ ఎలెక్ట్రిక్ కంపెనీలో తయారయ్యే పరంజామాకు సాటిగాఉంటవి.

అగ్గిపెట్టెలేబిల్స్ సేకరణ

ప్రపంచ వ్యాప్తిగాఉన్న శాలజేపం

బ్రస్సెల్ బార్ఫ్, జనవరి 8

అంతర్జాతీయ అగ్గిపెట్టెల ప్రదర్శన బ్రస్సెల్ నగరంలో వందొమ్మిది వందల అరవై రెండులో నిర్వహించారు పశ్చిమజర్మనీలో ఇట్టి ప్రదర్శన జరగడం ఇది రెండవసారి. అరవై ప్రపంచ దేశాలకు సంబంధించిన ఇరవై అయిదు వేల అగ్గిపెట్టెల లాగిశాలు ప్రదర్శించారు. చూడ్డానికి ప్రదర్శన రంగుల రంగుల్లో కళకళలాడుతూ ఉంది, అగ్గిపెట్టె లాగిశాలు ప్రదర్శించిన వారిలో ప్రపంచ ప్రముఖులు అనేకమంది ఉన్నారు. వీరిలో నెదర్లాండ్స్ రాణి జూలియానా, వైస్రాయ్ అధిపతి మాన్, అమెరికా అధ్యక్షుడు కెనెడి, క్యూబా రాజకీయ వేత్త ఫిడెల్ కాస్ట్రో పేర్కొనదగినవారు, పోలండ్ దేశానికిసంబంధించిన అగ్గిపెట్టె లేబిల్స్ మీద కిడారంగానికి సంబంధించినవి. స్విట్జర్లండ్ దేశానికి సంబంధించిన వాటి మీద జానపద నీతులు చిత్రింపబడ్డాయి. ప్రదర్శించిన వాటిలో అపురూపమైనవి స్వీడన్ దేశానికి సంబంధించినవి, అవి చేతితో వ్రాసిన ప్రకృతి దృశ్యాలు, ఇవి పదునెనిమిది వందల డెబ్బైలో తయారయినవి. ఫ్రాన్సు దేశానికి ఎగుమతికై ఉద్దేశింపబడ్డాయి.

స్పెయిన్ దేశానికి సంబంధించినఅగ్గిపెట్టెపై లేబిల్స్ స్పెయిన్ రాజ్యాన్ని ఏలిన రాజుల ప్రతిమలు చిత్రించారు. అగ్గిపెట్టె ప్రకటనా కార్యక్రమానికి ఉపయోగించడం పదునెనిమిదివందల ముప్పైలో జానీలీకరుతో ప్రారంభమైంది. నిజానికి ఒక విధమైన చరిత్రను ఈ అగ్గిపెట్టె లాగిశాలు తెలుపుతాయి అన్ని సంస్కృతి రంగాలకు సంబంధించిన విషయాలు ప్రజాబాహుళ్యానికి చాటడానికి అగ్గిపెట్టె లాగిశాలు ఉపయోగించడం ఒక అలవాటు అయింది.

అగ్గిపెట్టె లాగిశాల్ని సేకరించి భద్రపరచడంలో మహా మహులు తీసుకొన్న శ్రద్ధ రష్యన్ డ్యూక్ రాజు ఉదాహరణను బట్టి తెలుస్తుంది ఆయన ప్రపంచ దేశాలన్నీ పర్యటించి ఐదువేల మూడువందల ఎనభై నాలుగు రకాల అగ్గిపెట్టె లాగిశాల్ని జాగ్రత్త చేసేడు.

అగ్గిపెట్టె లాగిశాల్ని పోస్టు స్టాంపులను సేకరించడం మొదలు పెట్టడానికి నిదర్శనాలు ఉన్నాయి. ఇటీవల వీరి సంఖ్య క్రమంగా హెచ్చుగానే ఉంది పశ్చిమజర్మనీలో ఈ శాలజేపం మరీ ఎక్కువ. అందుకని వ్యాపార ప్రకటన కర్తలు ఈ అదును తీసుకొని తమ సరకుల విపరీత ప్రచారానికి అగ్గిపెట్టె లేబిల్స్‌ను ఉపయోగించడం మొదలు పెట్టేరు. (యు, పి, యస్)

గత మాసంలో వై.ఎం.సి.ఏ.హాల్లో నృత్యప్రదర్శనలిచ్చి జాతీయ రక్షణ నిధికి ఉడతాభక్తి రు.800 పై చిలుకు సమర్పించిన కుమారికి రత్న పరిఖ్.

మాతృదేశ రక్షణ కృషి

రక్షణనిధి- 9 వ జాబితా

న్యూఢిల్లీ, జన 8

ఢిల్లీలో జాతీయరక్షణ నిధి శాఖలోకికి వచ్చిన విరాళాల 9 వ జాబితా యీవేళ ప్రకటించబడినది. జాతీయ రక్షణనిధికి వెయ్యిరూపాయలు అంతకు పైగానూ, నగదు రూపంలోనూ, వస్తువులలో, అంటే 116 640 గ్రాములు లేదా అంతకు పైచిలుకు బంగారం బంగారు నగల రూపంలోనూ అందిన విరాళాలు మాత్రమే యీజాబితాలో చేర్చబడ్డాయి. 1962 డిసెంబరు 29 వరకు విరాళాలు ఇచ్చినవారి జాబితా దీనితో పూర్తి అవుతుంది

రాష్ట్రాల ప్రధాన కార్యాలయాలలో జాతీయరక్షణనిధి శాఖాలకు మొదటగా జమకట్టిన విరాళాలు యీజాబితాలో చేర్చలేదు; యీ విరాళాలకు సంబంధించిన వివరాలు ఆయా స్థలాలలో మాత్రమే లభ్యమౌతాయి.

ఈతొమ్మిదవజాబితాలోని కొందరు ముఖ్యమైన దాతల పేరు వారిచ్చిన విరాళాలు, యీ దిగువ పొందుపరచబడినాయి:

మానేజింగ్ డైరెక్టరు, ఇండియన్ కేబుల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా రు. 8,00,000.00 ఆకాశవాణిక్లబ్బు మద్రాసు రు. 1,731.43. అణుశక్తి శాఖ, అణు ఖనిజాల విభాగంలో ఆఫీసర్లు, సిబ్బంది,న్యూఢిల్లీ రు.1,832.50 దక్షిణరైల్వే గుంతకల్లు డివిజనుసిబ్బంది గుంతకల్లు రు. 1,279.50, దక్షిణ రైల్వే గుంతకల్లు డివిజను సిబ్బంది, గుంతకల్లు రు. 1,159.93, సింగపూర్‌లోని కొన్ని భారతీయ కంపెనీలు. ఇతరులు, సింగపూర్‌లోని భారతీయ కమిషను ద్వారా రు. 63,889.00, బ్రిటన్‌లో టూరింగ్‌టన్‌లో ఫోర్డు మోటారు కంపెనీలో పనిచేస్తున్న భారతీయులు రు. 2,469.00 పడెన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది రు. 1,888.00, పడెన్‌లో శ్రీ వాసి మహిళా విద్యార్థినివాసపు అధ్యక్షులు రు. 1,880.00 హాంకాంగ్‌లో భారతీయ వాణిజ్యమండలి కేరాఫ్ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ,న్యూఢిల్లీ రు. 25,000.00, బొంబాయిలోని పి. టి. ఐ. ఉద్యోగుల యూనియన్ హైదరాబాదు 7,219.00, నాలాంతు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సేకరించిన విరాళాలు 8,707, శ్రీ పాక్. ఎస్. పారిలేలా కేరాఫ్ భారత కమిషనరు, హాంగ్‌కాంగ్-రు. 5,000.

భారతీయ అసోసియేషన్ అధ్యక్షులు ఒంటారియో, కెనడా-రు.2,411 శ్రీ ఎ. ఎస్. ఆర్. చారి, కేర్ ఆఫ్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ న్యూఢిల్లీ రు. 1,001, మేజరు జె. ఎస్. గుజెయ్యారు. 1,023, పెట్రోల్ తయారుదేవే వారు పారంభంలో పరిశ్రమలలో అట్టి ఫ్యూజ్‌గేర్‌ల గిరాకీ ఎక్కువై 1960లో ఉత్పత్తి నాలుగింతలు పెరిగింది.

మద్రాస్ కర్మాగారంలోని 600 మంది పనివారిలో కొంతమంది సీనియర్ ఇంజనీర్లుతప్ప మిగతా అందరూ భారతీయులే 45 మంది స్త్రీలు. యీ కర్మాగారంలో ఇప్పుడు తయారవుతున్న పరికరాలు బ్రిటన్‌లోని ఇండస్ట్రియల్ ఎలెక్ట్రిక్ కంపెనీలో తయారయ్యే పరంజామాకు సాటిగాఉంటవి.

తరతరాలుగా లడఖ్ భారతదేశంలో అంతర్భాగం

చారిత్రక సాక్ష్యాధారాలు

లడఖ్‌లో విస్తృత భూభాగాలు తమవని చెప్పుకోవడానికి ఏదో ఆధారం చూపేందుకుగాను టిబెట్టు, లడఖ్ మధ్య జాతి, మత సంబంధ బాంధవ్యాలు ఉన్నాయంటూ పెకింగ్ ఒక అద్భుత కల్పనచేసింది.

ఈదుష్ప్రచారం అంతా లడఖ్‌లోని బౌద్ధమతస్థులను ఉద్దేశించి చేస్తున్నదే. వారి హృదయాలకు తీవ్రమైన బాధ కలిగించడమే కైనావారు అనుసరిస్తున్న వద్దతి, కాని పెకింగ్ ఒక విషయం- బౌద్ధమతం మొదట కాశ్మీరు నుంచి లడఖ్‌కు వ్యాపించిందనే విషయంమర్చిపోతోంది. బౌద్ధమతంలడఖ్‌కు వ్యాపించింది టిబెట్ నుంచి కాదు.

లడఖ్ పరిపాలకులు- పూర్వపు రాజులు తమభారతీయతను గర్వంతో చెప్పడానికిగాను తమ పేర్లకు ముందు "శాక్య" అని చేర్చుకొనేవారు. భారత చక్రవర్తి "ఇక్ష్వాకు" లడఖ్ రాజులలో పూర్వీకులలో ప్రథముడని -అనేక శాసనాలలో పేర్కొనబడింది. అటుతర్వాత మొగలాయీ పరిపాలనా కాలంలో లడఖ్ రాజులు మహమ్మదీయ పేర్లు పెట్టుకొన్నారు. 17 శతాబ్దంలో ఒక అధిపతిపేరు అక్వబాత్ మహమ్మద్‌ఖాన్. ఇంతవరకు దొరికిన నాణాలు మొగల్ పరిపాలకుల నాణాల రకానికి చెందినవి,లడఖ్‌లో ఉపయోగించే నిమిత్తం కాశ్మీరులో ముద్రించబడిన నాణాలివి. 1842మంచి లడఖ్ కాశ్మీరులో ఒక అంతర్భాగం అయ్యింది. టిబెటు దేశ చరిత్ర పండితుడు లుక్లానో పెటిచ్ మాటలలో ద ప్రాల్టం లేలడఖ్ ప్రాంతం అభివృద్ధి చరిత్ర పొదుగుపడ్డ భారత ప్రాంతాల చరిత్రగతిలో పూర్తిగా ముడిపడి ఉన్నది. మధ్య టిబెటులో లడఖ్‌కు రాజకీయ సంబంధాలు చాలా అరుదు.

17వ శతాబ్దానికి చెందిన ఒక టిబెట్టు ప్రభుత్వ రికార్డు-"లాడ్వగానరియాన్ రాజ్"లో చాలా పూర్వకాలంలోనే- క్రీ॥ శ॥ 10వ శతాబ్దం నాటికే లడఖ్ టిబెట్టుల మధ్య స్పష్టమైన, స్థిరమైన సరిహద్దు ఏర్పడిఉందని తెలియచేయబడింది. అప్పటి సరిహద్దు వివరణ అరిచూస్తే భారత దేశపు భూగోళ పటాలలో చూపబడిన సరిహద్దులో అది సరిగ్గా సరిపోతుంది.

ముఖ్యంగా దంచోక్ గ్రామం భారత సరిహద్దుకు లడఖ్ రంగంలోనిదేనని ఈరికార్డులో అత్యంత స్పష్టంగా తెలియ చేయబడింది. ఈ దంచోక్ గ్రామాన్ని చైనా దురాక్రమణదారులు 1962 అక్టోబరు 28వ తేదీన వశపరచుకొన్నారు.

దురాక్రమణ మూలముగా చైనావారు లడఖ్ ప్రాంతంలో దాదాపు 14,500 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రాంతం వశపరచుకొని, అక్రమించుకొని కూర్చున్నారు. కనీసం 1962 సెప్టెంబరు 8వ తేదీ పూర్వంతామున్న ప్రాంతాలకు వెళ్ళవలసిందని భారత దేశం చైనాను కోరుతోంది. అల్లాచేసినప్పటికీ కూడా లడఖ్‌లోని భారత భూప్రాంతంలో సుమారు 12,000 చదరపుమైళ్ళ విస్తీర్ణంగల ప్రాంతం చట్ట విరుద్ధంగా చైనా ఆక్రమణ క్రిందనే ఉంటుంది. కాని పెకింగ్ పాలకులు టిబెట్ - లడఖ్‌ల మధ్య మత సంబంధమైన సంబంధాలు ఉన్నాయని అద్భుత కల్పన చెయ్యడం ద్వారా తాము దురాక్రమణ ద్వారా సాధించిన భూభాగాలను శాశ్వతంగా భుక్తం చేసుకోవాలని ఆశిస్తున్నారు.

—....—

సూర్యమండలపు ప్రశాంతనవత్సరం

మాస్కో, జనవరి 8

సోవియట్ దేశ విజ్ఞాన శాస్త్రవేత్తలు సూర్యమండలపు ప్రశాంత సంవత్సర పరిశోధనలను జరపటానికి ఉద్యుక్తులవుతున్నారు ఈ పరిశోధనలు 1964 ఎప్రిల్ మొదటితేదీనుండి ప్రారంభమవుతాయి, ఈ సవత్సరంలోని సూర్యమండలానికి సంబంధించిన అనేక ముఖ్య పరిశోధనలు కొనసాగుతాయి. ఈ సమయంలో సూర్యమండల్మపశాంతస్థితిలో వుంటుందిగాబట్టి పరిశోధనలు మరింత సాధ్యమవుతాయి

విశాల విశ్వంలోంచి వచ్చే కాస్మిక్ కిరణాలను యీ సమయంలో పరిశోధించి లోకపు మొత్తం స్థితిగతులను గురించి అనేక విషయ

విజ్ఞాన విశేషాలు

విద్యుచ్ఛక్తి నిలవకు కొత్తపద్ధతి

గాలిని ద్రవింప చేసేటంత తక్కువ శీతోష్ణస్థితిలో ప్రత్యేక అయస్కాంత చుట్టల్లో పదిలపరచటం ద్వారా విద్యుచ్ఛక్తిని శాశ్వతంగా నిలువచేసే పద్ధతులు అభివృద్ధి చేస్తున్నారు. ఇంతే బరువుగల విద్యుద్ఘటం కంటే ఈతీగె చుట్టల్లో ఎక్కువ విద్యుచ్ఛక్తిని పదిలపరచవచ్చును కనుక అంతరిక్ష ప్రయోగాల్లో ఈపద్ధతులు ప్రవేశపెట్టబోతున్నారు.

మైనస్ 269 సెంటిగ్రేడ్ డిగ్రీల శీతోష్ణస్థితిలో ఉన్నత అయస్కాంత రంగాల్లో విద్యుచ్ఛక్తిని నిలువచేయగల ప్రత్యేక తీగెచుట్టలు గల ఈ సాధనాన్ని ఇటీవల శాంటా మనీకా (కాలిఫోర్నియా)లో జరిగిన అమెరికన్ రాకెట్ సొసైటీ స్పేస్ పవర్ సిస్టమ్స్ కాన్ఫరెన్సులో అమెరికా వైశాఖక విజ్ఞాన శాస్త్రవేత్త విలియమ్ ఎఫ్. హాజెల్ అంతరిక్ష విజ్ఞానవేత్తలు, ఇంజనీర్లకు వివరించారు.

విద్యున్నిరోధకముగాని లోహపు తీగెను కొత్తగా అభివృద్ధిచేసి ఆతీగె చుట్టల్లో చాల అయస్కాంత రంగం సృష్టించి నిలువుతుంది. ఆతీగె చుట్టలకు విద్యుచ్ఛక్తిని పంపించి అక్కడ ఎన్నాళ్ళయినా నిలువ చేయవచ్చును. అవసరమయినప్పుడు దానిని సరఫరా చేయవచ్చును.

అసాధనపు వాహక గుణాలు అభివృద్ధి అయేటందుకు మైనస్ 269 సెంటిగ్రేడ్ శీతోష్ణస్థితిలో హీలియమ్ ద్రావకంలో దానిని ఉంచుతారు. విద్యుచ్ఛక్తి నిలవ చేసే పరికరాలను ఇన్సులేటెడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మందపంలో బిగించి ఉంచుతారు,

మామూలు బ్యాటరీ కంటే ఆసాధనం ఎన్నో రెట్ల విద్యుచ్ఛక్తిని పరఫరా చేయగలదనీ, సరిగా తయారు చేయబడిన చిన్న సూపర్ కండక్టింగ్ తీగెచుట్టు కూడా సెకండుకు మైగా వాట్లనుండి అనేక నిమిషాల వరకూ లోవాట్ల వరకూ విద్యుచ్ఛక్తిని పంపించగలదని డాక్టర్ హాజెల్ తెలియజేశారు.

చర్మవ్యాధులకు కొత్తమందు

చర్మవ్యాధులకు పూరిగ్రా నయం చేసే కొత్తమందులు, ప్రత్యేక పట్టీలను గురించి వాషింగ్టన్ నగరంలో ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ డెర్మటాలజీ కాంగ్రెసు మహాసభలో తెలియజేయబడింది.

ఒకటి రెండురోజుల వరకూ శరీరానికి అతుక్కుని మందు అటూ ఇటూ, పోకుండా పెట్టిఉంచే ప్లాస్టికు ఫిల్ములను గురించీ, కొత్తగా ఇటీవలే అభివృద్ధి చేసిన సింతటిక్ కార్టికాస్టెరాయిడ్ మిశ్రమాలను గురించి తోటి వైద్యులకు డాక్టర్ డెడ్ ఆర్. పాల్మర్ అనే ఇద్దరు వైద్యులూ తెలియజేశారు.

"రకరకాల కరపాలి, విచర్చిక (చర్మ)వ్యాధి మొదలైన వాటి నిర్మూలనలో" ఈపద్ధతి చాల బాగా పనిచేస్తున్నది. కార్టికాస్టెరాయిడ్సును కడుపులోనికి ఇవ్వకుండా, శరీరంలో చాల భాగాలకు-పైవరకు శరీరం అంతటికీ- ఈవ్యాధి సోకినప్పటికీ ఈ పద్ధతిలో నయం చేయవచ్చు" నని అన్నాడాయన.

రెండేళ్ళుగా 1600మంది రోగులకు చికిత్సచేసి జరిపిన పరిశీలనలను బాల్టిమోర్ (మేరీల్యాండ్)కు చెందిన డాక్టర్ పాల్డ్, డాక్టర్ హారీ ఎమ్. రాబిన్‌సన్ జూనియర్, సిన్‌సినాటీ (ఓహైయో)కి చెందిన డాక్టర్ లియోన్ గోల్డ్‌మెన్ వివరించి చెప్పారు. ఇంతకు ముందటివంటి చికిత్సకు నయంకాని అనేక చర్మవ్యాధులను ఈచికిత్సా విధానంతో నయం చేయవచ్చు"నని ఆనివేదికలో తెలియజేశారు.

ఈచికిత్సవల్ల శరీరంలో గానీ, చర్మంపైన గాని మరేలాంటి జబ్బులు రేయవని పరిశీలనల మూలంముగా తేలింది.

కృత్రిమ అంతరిక్షంలో 14 రోజులు

అంతరిక్ష పరిస్థితులు కల్పింపబడిన ఒక గదిలో అయిదుగురు వ్యక్తులు ఇటీవల 14రోజులు గడిపారు. అంటే వీరు భూమి చుట్టూ పరిభ్రమణాలు చేసినదానికి సమానం.

అమెరికా జాతీయ అంతరిక్ష సంస్థ (నాసా) తలపెట్టిన నిర్మల ప్రాణవాయువు వాతావరణ పరిశీలనల్లో పాల్గొన్న నాలుగు వలంటీర్ల బృందాల్లో ఇది కడపటిది.

ప్రాణికు జెమినీకి, భవిష్యత్తులో అంతరిక్షంలోనికి మానవుని పంపే ప్రయత్నాలకూ పనికివచ్చే ఒక సులభమూ, తేలిక అయిన ఏకవాయు మందనం అభివృద్ధి చేసేటందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నవి.

అగది (చేంబరు)లో ఉన్నప్పుడు ప్రతివ్యక్తి రోజుకు 10గంటలు పని చేస్తూ 688ప్రత్యేక శారీరక, మానసిక పరీక్షలకు లోనయినారు. నిర్మల ప్రాణవాయువు వాతావరణంలో వేర్వేరు వత్తిడి సమయాల్లో మానవులు ఎలా పనిచేస్తారో, ఎలా తట్టుకొంటారో చూడటానికే ఈకార్యక్రమం తలపెట్టారు.

చంద్రగ్రహం నేల పరిస్థితులు

చంద్రమండలం మీద తొలిసారిగా మానవుడు అడుగుపెట్టినప్పుడు చంద్రగ్రహం నేల పరిస్థితులు ఎలావుంటవో తెలుసుకొనేటందుకు జాతీయ అంతరిక్ష సంస్థ (నాసా) తరఫున అమెరికా ఆర్బర్ రిసెర్చిఫౌండేషను ఇటీవల పరిశీలనలు జరుపుతున్నది.

చంద్రగ్రహపు నేలమీద ఉండే స్థితిగతులు కనిపెట్టేటందుకు అయిదేళ్ళ వరకు జంగే కార్యక్రమంలో తొలి ఘట్టంగా ఈ మూడు నెలల పరిశీలనలు జరుగుతున్నవి. కల్పిత చంద్రనలం మౌలిక గుణాలు, విమానాలు వగైరా దిగినప్పుడు, ఎగిరినప్పుడూ, పొరంగాలు త్రవ్వినప్పుడు తొలచినప్పుడూ, ఏవైనా నిర్మించినప్పుడు పైర్లుగల వాహనాలు, వగైరా నడిచినప్పుడు అక్కడినేల ఎలా ఉండేది తెలుసుకొంటారు.

చంద్రగ్రహం నేలమీద దిగే వాహనాల వేగం, దిగేటందుకు అవసరమైన ప్రాంతం లోపలికి దూసుకుపోయేదానిరూపమూ, చంద్రవాతావరణంలో నేలల గుణాలను తెలుసుకొనేటందుకు తొలి ఏడాదిలో లేదా రేటరీలో పరిశోధన జరుగుతుంది.

చంద్రగోళం గర్భంలో ఎంతవరకు లోహాలు ఉన్నదీ, వాటి గుణాలు ఎటువంటివో తెలుసుకొనేటందుకూ, నేలల బలం రీత్యా చంద్రగోళంలో శూన్యం ఎంతస్థాయిలో ఉన్నదీ కనిపెట్టేటందుకూ తీవ్ర పరిశోధనలు జరుగుతవి.

ఉష్ణ, రేడియో ధార్మిక శక్తి మూలముగా చంద్రతలం మీద కలిగే ప్రభావం, ప్రేలుళ్ళు, పర్ జెట్ ప్రేలుళ్ళను గురించి తర్వాత పరిశోధనలు జరుగుతవి.

మానసిక వ్యాధులకు కారణం

మెదడులో రసాయన పదార్థాలు సమపాళ్ళలో లేకపోతే మానసిక వ్యాధులు రావచ్చు. ఈవిషయాన్ని అంతర్జాతీయ విఖ్యాతి గలిగిన జీవరసాయన శాస్త్రవేత్త డాక్టర్ డి. డబ్ల్యు. వూలీ ఇటీవల ప్రచురించిన పుస్తకం "డి బయోకెమికల్ బేసెస్ ఆఫ్ సైకోసిస్"లో తెలియచేశారు.

న్యూయార్కు నగరంలోని రాకీఫెల్లర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆయన అధ్యాపకుడు.

పసితనంలో గానీ, లేక పుట్టక పూర్వంగానీ గలిగిన మానసికగాయం ఫలితంగా మతిభ్రమణం కలుగుతుందనే ఫ్రాయిడ్ సిద్ధాంతాన్ని ఈ కొత్త జీవరసాయన సిద్ధాంతం సవాలు చేస్తుంది.

మానసిక వ్యాధికి అసలు మూలం మానసిక గాయమని ఫ్రాయిడ్ చేసిన సిద్ధాంతం సరికాదని డాక్టర్ వూలీ వాదం. దీనికి మూలకారణం జీవరసాయన మార్పు అని ఆయన అన్నారు. తన ఈసిద్ధాంతాన్ని అనేక విషయాలు బలపరుస్తున్నవన్నారు.

మానసిక ఆరోగ్యానికి మూలకందమైన రసాయనం నెరటోనిన్ హార్మోనని ఆయన నమ్మకం. పదేళ్ళక్రితం వరకూ ఇలాంటిది ఉన్నదని ఎవరికీ తెలియదు. దానిని కనిపెట్టిన తర్వాత మానసిక వ్యాధులకూ దానికీ చాల దగ్గర సంబంధం ఉన్నదని కూడా శాస్త్రవేత్తలు తెలుసుకొన్నారు. నెరటోనిన్ గురించీ, దాని వలన కలిగే అధిక రక్తపు పోటును తగ్గించేటందుకు వాడే తదికర ఔషధాలను గురించీ డాక్టర్ వూలీ ఆ పుస్తకంలో వివరించారు. మెదడులో నెరటోనిన్ చాల తక్కువగా ఉంటే మానసిక మాంద్యం కలుగుతుందనీ అది మరీ ఎక్కువగా ఉంటే నిద్రలో పలవరింతలు ఆందోళన వగైరాలు కలుగుతవనీ ఆయన అనుకొంటున్నారు.

గోలకొండ గ్రంథాలయము

విశ్వకవి:

ఇది శ్రీగోదా గ్రంథమాల బాల సాహితి: అష్టమకళ్ళము-

రచయిత- శ్రీ డి. రామలింగము గారు. వీరు హైదరాబాదీయులేగాని ప్రస్తుతం ఢిల్లీలో ఉద్యోగులు. పుటలు 54, వెల ఒక రూపాయి. ప్రతులకు శ్రీగోదాగ్రంథమాల, శ్రీమన్నారాయణపురం, ఉల్లిపాలెం పోస్టు-కృష్ణా జిల్లాకు వ్రాయాలి.

"జనగణమన" అనే జాతీయగీతం రాని విద్యార్థులుండరు. కాని ఆగీతమును రచించినవారెవరో చాల మందికి తెలియదు. తెలిసినవారికైనను విశ్వకవి రవీంద్రనాథ టాగూరు జీవిత విశేషములు తెలియవు. ఈగ్రంథ రచయిత బెంగాలీ సాహిత్యాన్ని కూడా తరిచిచాలలకు ఈగ్రంథం అందించారు.

విద్యార్థులలో ఉన్నత పదవికి రాదగిన వారెందరున్నారో ఎవరికీ ఎరుక. కావున ఇట్టిపొత్తములు బాలురకు అవశ్య పఠనీయములుగా నొసర్చినపుడు అభివృద్ధిలక్షణములు గలవారు ఆ మహాపురుషుల అదర్శములను ఒకపడిగా పెట్టుకొని వన్నెకెక్కుదురు. గ్రంథము బాలురపఱనువైన శైలిలో సరళముగా నడచినది.

ఆల్బర్టు స్వైజర్:

ఇది శ్రీగోదా గ్రంథమాల బాల సాహితి: దశమకళ్ళము.

రచయిత-శ్రీ "విరించి" పేజీలు48 వెల: రు. 0-75 ప్రాప్తిస్థానము శ్రీగోదాగ్రంథమాల, పైచిరునామాకే వ్రాయవలెను.

ఆల్బర్టుస్వైజర్ ఫ్రాన్సుదేశస్థుడు. ఏదేశస్థుడైనను దయా ధర్మదానములనే మూడునడ్డుగుణాలకు అలవాలమైన వాడు ప్రపంచమహాపురుషులలో పరిగణనకు వస్తాడు. దయఅనగా పరదుఃఖసహిష్ణుత్వము. ధర్మమనగా డ్యూటీఫుల్ నెస్. దానము అనగా త్యాగగుణము. ఈలక్షణములన్నియు కలిగి మానవసేవకొరకే తన యావజ్జీవితమును ధారపోసినేటి ఆ తన అవిరత వైద్యసేవను తోటిమానవులకందజేయుచున్న ఇట్టి ఆదర్శపురుషుల చరిత్రలు బాలబాలికలకు అవశ్యపఠనీయములు. ఈగ్రంథము కూడా సులభశైలిలో మనోధమై అలరారుచున్నది.

నామమహిమ (ఆధ్యాత్మిక నాటకము)

ఇది శ్రీగోదా గ్రంథమాల దశమ పుష్పము.

రచయిత శ్రీనల్లాన్ చక్రవర్తుల వేంకటనరసింహాచార్యులుగారు. పేజీలు 63, వెల: ఒక రూపాయి. ప్రాప్తిస్థానము శ్రీగోదాగ్రంథమాల-పైచిరునామాకే వ్రాయవలెను.

ఇదిఒకవైలాగ్ అనగా ఉక్తిప్రత్యుక్తులతో రచించబడినది. ఇందు రంగవిభాగములును కల్పింపబడినవి. కాని నంధులు నంధ్యంగములుఇందు పొందుపరచబడలేదు. ప్రత్యేకముగా పేర్కొనకబడకపోయినను బాలబాలికలు ఇట్టి రూపకములయందు పాల్గొని తమ నటనా కౌశలమును వెంపొందించుకొనగలరు. ప్రాచీన వాఙ్మయము వలెనే ఇది కూడ అప్రకాశము పఠనము కాకుండ జేయుట కుపకరించును, భాగవతాది గ్రంథములయందలి కథలను సంకలన మొనర్చి ఈసంవిధానకమును సృష్టించినారు రచయిత. ఒక మహా విషయమును చాటుటకుద్దేశించబడిన ఈగ్రంథమున దోషరహితయేజనించదు. భాష వ్యావహారికము, శైలి సరళము, సర్వమత సామాన్యమైనది విశ్వాసము అట్టిదానిని ఈగ్రంథము నొక్కివక్కాణించుచున్నది.

యాదవరాఘవ పాండవీయము

రచయిత పూర్వకవి నెల్లూరి రాఘవ. టీకాకర్త శ్రీసరిపెల్లివిశ్వనాథశాస్త్రి (విద్వాన్) ఎం.ఏ,పి.ఎల్. పేజీలు 66 మూల్యము రు. 3. ఈ గ్రంథము క్రీ. శ. 1717 లో రచించబడినది. 1886 లో ముద్రితమైనది. 1949లో టీక వ్రాయబడినది. గ్రంథకర్త నెల్లూరి రాఘవ కవితన్ను గూర్చి సీ. "శతలేఖనీ పద్య సంధాన చాతురీ- ఘటికాశత గ్రంథకరణ పటిమ.....గీ..... అమరగూడ్తును నెరి రాఘ వాఖ్యకవిని"అనియు చు॥ "అవునన కాశ్య వంక్తి పదియర్థములన్ రచియింప నేర్తు" అనియు తెలుపుకొనెను. ఇట్టిగ్రంథమునకు టీకవ్రాసిన వారు విద్వత్కవిరాజు, కవికుల శేఖర ఆచార్య సరిపెల్ల విశ్వనాథశాస్త్రి ఎం.ఏ. విరు నిజాంకాలేజీలో (హైద్రాబాద్) ఆంధ్రభాషకు ఆచార్యులుగా పనిచేసి ఇప్పుడు విశ్రాంతి తీసికొనుచున్నారు.

ద్వ్యర్థిత్రర్థి కావ్యముల రచనఎంత కష్టమైనదో వ్యాఖ్యానమును అంత కష్టమైనదే. ఒక్క యాశ్వాసము మాత్రము టీకానుమేకముగా ప్రచురితమైనది. ఇది నాల్గాశ్వాసముల కావ్యము. తక్కినభాగము అచ్చులో నున్నది. త్వరలో వెలువడగలదు. ఇందు 5॥ వ పద్యము.

చ. ప్రమదమెఱర్పఁగాంచె నలరాజ
ద్వితీయలతాంగి చేవకి
రమణి మనోజ్ఞవాణి పతిరంజన
శీలయశోధిరామ వ
త్క్రమవృధ గిరితస్తుత విరాజిత
సద్గుణపాళికైక య
త్తి మనరునిన్నదా భరతున్నృతి
శాహ్వయుగృహ్ణుదివ్యునిన్.

అనియున్నది. నాల్గవపాదమునఒక అక్షరము తక్కువైనది. యతి పోయినది—"ఉత్తమనరునిన్ సదాభరతన్నృతిశాహ్వయుగృహ్ణు దివ్యునిన్"అని యుండవచ్చు. ప్రథమ పాదమున"నలరాజు ద్వితీయ లతాంగి" అని యుండవలెను. టీకయందు యాదవవక్షమున "సత్క్రమ వృధగిరితస్తు "అనుచోట వృధక్ ప్రత్యేకముగా ఈరీతి పేర్కొనబడి స్తుతకొనియాడబడినది అని కవి హృదయము. ఇందు వృధ పలువిధముల అని యున్నది. ఇట్టి గ్రంథముల పరిశీలనవల్ల బుద్ధివైశద్యములవడును. భాషను వలసినట్లు మలచగల నేర్పలవడును. మనప్రాచీన కవులమేధాసంపత్తి గోచరించును. అనేకపురాణార్థగ్రహ రహస్యములు తేట తెల్లమగును. స్థాలీపులాకన్యాయమున ఒక పద్యము మాత్రముదాహరించితిని.

ప్రతులకు శ్రీసరిపెల్ల విశ్వనాథ శాస్త్రిగారు
1-8-117/1/1 చిక్కడపల్లి
హైదరాబాద్-20(ఆం.ప్ర.) అని వ్రాయవలెను.

ప్రస్తుత పరిస్థితులు- పౌరుల బాధ్యతలు

"మనము నిర్వహించవలసినబాధ్యతలు అగణితములైనవి. మనమాతృదేశ గౌరవ రక్షణకై ఆవి భరింపరానివిగాన. దేశభక్తి మన రక్తనాళములు ప్రవహించుచున్నప్పుడు ఎంతటి త్యాగమునకైన సంసిద్ధులము. ధర్మము మన పక్షమునే ఉన్నది, ప్రపంచములోని పెక్కుదేశములు కూడా దీనిని గుర్తించినవి, ధర్మమునకే జయము తప్పక లభించును," అని ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇటీవల ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి, "ప్రస్తుత పరిస్థితులు-పౌరుల బాధ్యతలు" అనే విషయంపై ప్రసంగిస్తూ అన్నారు, వారి ప్రసంగం పూర్తిపాఠం దిగువ ఇవ్వబడినది:-

"మన దేశం మీద దురాక్రమణ మేఘాలు ఆవరించిన దగ్గరినించి ఏర్పడిన అత్యవసర పరిస్థితులను గురించి మీకు తెలుసు, కృతఘ్నులై, పైగా మిత్రద్రోహులై, మన మాతృభూమిమీద దాడిచేస్తున్న చైనా ముష్కర నాయకుల దుర్నీతిని నిర్మూలించడంలో ప్రతి పౌరుడూ తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చి శత్రువులకు బుద్ధి చెప్పవలసి ఉంది, 200 సంవత్సరాల బానిసత్వంనుంచి అహింసాపోరాటంతో విముక్తిని సాధించి, స్వాతంత్ర్యవాయువుల్ని పీలుస్తున్నాం. ప్రపంచంలో శాంతి సమైక్యతలకై మన ప్రియతమ నాయకుడైన జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వాన కృషిచేస్తూ ప్రపంచ రాజ్యాలలోసమున్నతమైన, గౌరవప్రదమైన విశిష్టస్థానాన్ని సంపాదించుకున్నాం ఇలాంటి మనల్ని చూస్తే కన్నుకుట్టింది చైనా నాయకులకు. అందుకే వారిలో నిండి నిబిడీకృతమైఉన్న యీఆగ్రహ, ద్వేషాలు పెల్లుబికి పొంగిపొర్లుతున్నాయి.

"శాంతి సత్య అహింసలనే ధ్యేయాలుగా ఉంచుకొని, స్వశక్తితోను, అనేక మిత్ర రాజ్యాలచేయూతతోను బహుముఖంగా మనదేశం అభివృద్ధి చెందుతున్నది. ఇంటగెలిచి రచ్చగెలిచినట్లు దేశాభ్యుదయంతో పాటు విశ్వశాంతి కృషితో ప్రపంచదేశాల గౌరవాభిమానాలను కూడా ఇతోధికంగా పొందుతున్న మనదేశాన్నితిరోగమనం పాలుచేయాలని, అసహ్యం. అవమానాలపాలు చేయాలని చైనాప్రభుత్వం భావిస్తోంది, తలచుకోడానికి ఒకగూడు కట్టుకొనడం చేతకాని కోతి, పడుతుల కట్టుకున్న గూళ్ళను పెరికిపారవేసిన కథగా-చైనా తన కుటిలనీతిని ప్రపంచానికి చాటి మన మాతృభూమిమీద ముష్కరత్వంతో దురాక్రమణకు ఒడిగట్టింది, చైనా మనలనే కాదు, సర్వప్రపంచాన్నీ బహిరంగగా వంచించి పాలు పోసి పెంచిన కాలసర్పంలా మన భారతదేశాన్ని కాటువేసింది, ఈ కాటుతో భారత స్వాతంత్ర్యం సఫా అవుతుంది అనుకుంది, విషాన్ని విరిని శక్తిమాత్రమే కాదు కాటు వేసిపోయిన ఆకాలసర్పాన్నే రప్పించి దానిచేతనే ఆవిషాన్ని పీల్పించి మళ్ళీ విందివేసి ఆ సర్పపు కోరలను కూడా పీకగల శక్తిపైతం భారతీయులకు ఉన్నదన్న సంగతి చైనావారు మరచిపోయారు. గడ్డిపరచి పక్షులపాయులై ప్రవర్తించారు. ఒక చెంపచెబ్బతో ఒక వంక రక్తం చిందుతున్నా రెండవ చెంపను చూపించి అహింసే పరమధర్మంగా మహాత్ముని అడుగు జాడల్లో స్వాతంత్ర్య సముపార్జనచేసిన మనం యుద్ధసన్నద్ధులం కాకేమనుకుని, ముష్కరమైన సైనికశక్తికి బెదిరి తమ దురాక్రమణకు స్వాగతం పలికి దాసోహమంటారుని దురాశతో ఆ చైనా వారు యీ విధోహానికి పాల్పడ్డారు. మన ప్రధాని నెహ్రూ చెప్పినట్టు మన స్వాతంత్ర్య పరిరక్షణకై మనసర్వస్వాన్నీ ఒడ్డుతామనీ, కత్తికి కత్తిదూస్తామనీ, తుదిరక్తబిందువు నైతం చిందేదాకా హోరాహోరీగా పోరాడుతామనీ, ప్రజలందరం ఇలా ఒకే ఒకవ్యక్తిగా (విశ్వంభి) ఊహించుకోలేకపోయారు.

"దురాక్రమణే ధ్యేయయంగా ఉన్న యీ దుర్నీతిని శాశ్వతంగా నిర్మూలించడానికి దీర్ఘయుద్ధానికి సైతం సిద్ధపడి మనభారత ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ పరిస్థితిలో కోట్లాది సంవత్సరాలుగా వేదికాలానికి పూర్వమునించి ఉత్తర సరిహద్దుగా ఉన్న పవిత్రహిమాలయాలే మన దేశపు సరిహద్దులుగా మన స్వాతంత్ర్యాన్ని మన భౌగోళిక పరిమితిని మనం పరిరక్షించుకొనడంలో ప్రతిపౌరుడు తన బాధ్యతను తాను నిర్వహించవలసి ఉంది. చైనా సైనికులు మన భూభాగంలోకి చొచ్చుకొని వస్తున్నారనీ, వారిని మెడబట్టి గెంటవలెననీ ధర్మావేశంతో మనగుండెలు ఉప్పొంగిపోయారు, వీరావేశంతో మన రక్తం ఉడుకులెత్తి ఉరకలు పెట్టింది. స్వాతంత్ర్య పరిరక్షణకై మన ఉత్తర సరిహద్దులలో నెత్తురుమడ్డలుకట్టిస్తూ ఎముకలను కొరికేచలిలో కండలు కరుడుగట్టుకొనిపోయే మంచుకొండలల్లో భయంకరమైన యుద్ధంచేస్తున్న మన సైనికుల సహాయార్థం కుల, మత, వర్గాది భేదాలు లేకుండా అంచరిపద్దనుంచిసర్వవిధాల సహాయం అభిస్తున్నది. మనముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవ రెడ్డి గారు మొన్న అసెంబ్లీలో మాట్లాడుతూ మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రి అర్థ, వస్తు బలాలనేగాక మొత్తం రాష్ట్రం సర్వస్వాన్ని కేంద్రప్రభుత్వ వినియోగార్థమై సమర్పించడానికి సంసిద్ధులమేనని ప్రకటించారు. మన ముఖ్యమంత్రి ఇచ్చిన యీ వాగ్దానాన్ని నిర్వర్తించడంలో ఎవరిపాత్రము వారు నిర్వహించడానికి ప్రతిక్షణం మనసంధ్ధ ఉంటాను నడానికి నాకేమీ సందేహం లేదు. పడిట్ నెహ్రూ విధానాన్ని హృదయపూర్వకంగా పూర్తిగా సమర్థించడం ప్రతి పౌరుని తొలిబాధ్యత. మనదేశం ఇంతవరకు ప్రణాళికల దృష్ట్యా శాంతి కాముకత్వంతో అభ్యుదయగామిగా పురోగమిస్తున్నందువల్ల చైనా దాడిని ఎదుర్కొనే అంతటి ఆయుధ వస్తు అందువల్ల మన స్వాతంత్ర్య రక్షణలో మనల్ని ఎదుర్కొంటున్న యీ అగ్నిపరీక్షలో విజయం సాధించడానికి, మనకీర్తి ప్రతిష్ఠల ప్రపుల్లతకై ఇప్పుడు మనకు--చైనాతో వచ్చిన యుద్ధంతో ప్రతి భారత పౌరుడికీ సంబంధం ఉన్నది. మనలో ప్రతి ఒక్కరం కూడా మన మన శక్తి సామర్థ్యాలు-మానసిక శారీరక శక్తి సామర్థ్యాలకు అనుగుణముగా మన పాత్రను నిర్వహించ వలసి ఉన్నది.

ఉపాధ్యాయులు ఇతర పౌరులకంటె పదిరెట్లుగానూ భిన్నమైన వారు కారు. వారికి తాము నిర్వహించవలసిన పాత్ర మన్నట్టుగా కాదాని, తాము విద్యార్థులకు బోధించే పాఠాలు మనకు ఎంత స్పష్టంగా ఉంటాయో ఈ విషయం కూడా అంత స్పష్టంగా కావాలి.

ఇప్పుడు ప్రతి భారత పౌరుడు కూడా పూర్వపు కంటె ఉత్తమంగా. పూర్వపు కంటె ఎక్కువ క్రమశిక్షణతో తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి. అకనిఅవసరపు కృషి దేశానికి చైనావారి సవాలును ఎదుర్కొడానికేకాకుండా వారి దాడిని తిప్పికొట్టడానికి కూడా అవసరం. ఇది అసాధారణ పరిస్థితి. ఈ పరిస్థితిని ఎదుర్కొడానికి మనం అసాధారణమైన, అపూర్వమైన కృషి చెయ్యవలసి ఉన్నది.

ఇతర చాలా వృత్తులలో ఉన్నవారి వలెనే ఉపాధ్యాయులకు కూడా ద్వంద్వ వ్యక్తిత్వం ఉన్నది. ఒకటి అసలు వ్యక్తిత్వం రెండోది బాహ్యప్రపంచానికి కన్పించేది. ఈ వృత్తిలో ఈ రెండూ ఒక దాని కొకటి పరిపోషకంగా ఉండాలి.

ఒక ఉపాధ్యాయుడు బాగా బోధించాలంటే ఆయన ఏ యితర పౌరుని కంటె ఎక్కువగా తన వృత్తికి అత్యంత సన్నిహితుడు కావలసి ఉంటుంది. లేకపోతే కపట నాటకం శాస్త్రా అతి త్వరలోనే బయట పడిపోతుంది. ఆయన బోధన విని విద్యార్థులు ఉత్సాహం తెచ్చుకోడానికి బదులుగా ఆయన్ను గేలిచేస్తారు. అదువల్ల ఈ అత్యవసర పరిస్థితిలో ఉపాధ్యాయుడు తన విద్యార్థులను ఉత్తేజ పరిచి తన వెంట నడిపించడానికి ముందు జాతీయ రక్షణ కృషికి హృదయ పూర్వకంగా అంకితం కావాలి.

ఈ సందర్భంలో ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు భారత - చైనాల మధ్య వచ్చిన ఈ సంఘర్షణ వారి భవిష్యత్తుకు ఎలాసంబంధించి ఉన్నదో వివరించవలసిన అవసరం ఉన్నది. వారిని కన్నదేశం— మాతృదేశం కొన్ని శతాబ్దాల చాస్త్రం అనుభవించిన అనంతరం ఇటీవలనే స్వాతంత్ర్యం సంపాదించింది. ఈ 15 సంవత్సరాలలోనూ శాంతి సాధకరు, వెనుక బడిన వారి-వారు వివిధ జాతులు కానీ వ్యక్తులుకానీ-వారి హక్కుల కోసం భారత దేశం నిర్విరామంగా కృషి చేసింది, భారత దేశం నలకొల్పిన ఆదర్శం, భారత దేశ చరిత్ర నేర్పిన గుణపాఠాలు, భారత దేశ ఉత్తమ తరగతికి చెందిన మహానాయకుల జీవితాలు-వీటి అన్నింటి మూలముగా అనేక జాతులు, అనేక దేశాలు స్వాతంత్ర్య సముపార్జనకై పురోగమించడానికి మార్గం కల్పించబడింది. భారత దేశం ఇటు పరదేశంలో ఆచరించడానికి, అటు బయటి దేశాలతో సంబంధ బాంధవ్యాల కొరకూ ఒక విశిష్టమైన జీవన విధానాన్నీ, ఒక ప్రభుత్వ విధానాన్నీ రూపొందించుకొన్నది. దీనిమూలముగా ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందిన వివిధజాతుల ప్రజలు. రెండు ఖండాలలో క్రొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలు ప్రపంచ సమితులలో గర్వంగా. గౌరవంగా తలయెత్తుకొని తిరగడానికి, నాగరక ప్రపంచ సంఘం యొక్క అభివృద్ధికి కృషి చెయ్యడానికి, అందులో తమ ప్రభావం కనబరచడానికి అవకాశం కలిగింది.

ఈ పరిస్థితి అంతటికీ ఇప్పుడు నీర్పడింది. ఈ దండయాత్ర జరిపింది వలస రాజ్యాధిపతులు లేదా సామ్రాజ్యవాదులు కాదు. గత ప్రపంచ సంగ్రామం విశేషతలుకూడా కాదు. ఈ దాడి జరిపింది పొరుగున ఉన్న ఒక ఆసియా దేశం, అదీ ఇటీవలే దాస్య విముక్తి సాధించిన దేశం. పైపెచ్చు రాజకీయ పగలనక అదే పనిగా సామ్రాజ్య వ్యతిరేక నినాదాలు చేస్తున్న దేశం అది.

ఆదేశం ఈ విధంగా ఎంత గమ్మత్తు దోహం చేసిందీ ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియ చేయవలసిఉంది. ఆటవికుల పరిపాలనకు తల ఒగ్గడమా లేదా మన న్యాయ పరిపాలనను నిరూపించుకోవడమా-అన్నది తేల్చుకోడానికే ఈ యుద్ధం జరుగుతున్నదని ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వివరంగా తెలియజేయాలి.

(తరువాయి చూడుడు)

చైనాతో సంఘర్షణ నేర్పిన గుణపాఠాలు

విద్యార్థులు వాటిని అర్థం చేసుకొనేలా చెయ్యడం ఉపాధ్యాయుల కర్తవ్యం

మన సైన్యాన్ని మనం మరింత బలీయమైందిగా రూపొందించుకోవలసి ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రణాళికా కార్యక్రమాలు కుంటుబడకుండా దేశ రక్షణ కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగించడానికి ధన, కనక, వస్తు సామగ్రిని ప్రతిఒక్కరూ వీలైనంత ఎక్కువగా విరాళంగా ఇవ్వాలి. అన్నిటికంటే ఆయుధాల కొనుగోలులో విరాళాలకంటె మేలైన బంగారమే ఎక్కువగా ఉపయోగించేది. అన్నమాట యువకులు మరిచిపోకూడదు. సమర్థులైన యువకులు సైన్యంలో చేరడానికి ఉత్సాహంతో ముందడుగు వేయాలి. ఉత్పత్తిని పెంచడం. ఖర్చులు తగ్గించడం అన్నిరూపాలలోనూ పొదుపును ఆలవరచుకోవడం ఇప్పుడు ప్రతిఒక్కరూ చేయవలసిన పనులు.

"ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో స్వీయ దౌర్బల్యం చేతకానీ, ఒకరి బోధన వల్లకానీ, ప్రజానీకంలో భయభ్రాంతులు కలగడం సంభవం. కనుక ఇటువంటి అవాంఛనీయమైన పరిస్థితి ఏర్పడకుండా ప్రజలు ఆత్మవిశ్వాసంతో మనోనిబ్బరంతో ధైర్యస్థయిర్యాలతో ఉండేట్లు జాగ్రత్త వహించడం ప్రతి పౌరుని కర్తవ్యం. స్వార్థపరులైన అవకాశవాదులు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంటారు. ప్రస్తుతపు యీఅత్యవసర పరిస్థితిని ఆదునుగా తీసుకుని అధిక లాభాలు అక్రమ లాభాలు గడించడానికి ఇలాంటి సంఘదోహులు, స్వార్థపరులు పూనుకోవడం జరుగవచ్చు. ఇట్టి వంచకులను ఒకకంట కనిపెడుతూ వారి ఆటలు కట్టించడం ప్రతిదేశభక్తుని బాధ్యత. నిర్భయంగా అలాముందుకు వచ్చేవారిని ప్రభుత్వం పూర్తిగా ప్రోత్సహిస్తుంది.

"గోరంతలు కొండంతలుగాచేసి చెప్పడం, లేదా ఆధార రహితమైన వార్తలను, వదంతులను విశ్వసించి కంగారుపడిపోవడం, వాటినివ్యాపింపజేయడం మహాపరాధం. నేను ప్రతి పౌరుడూ యీసేరానిని కొన్నిఆమడల దూరంలో ఉండటం అవసరం.

"మన ముఖ్యమంత్రి నుడివినట్లు, మనశత్రువును ఎదుర్కొడానికి సాగిస్తున్న సమరం కేవలం మనదేశ సరిహద్దుల్లోనే కాకుండా ప్రతివ్యవసాయ క్షేత్రంల

ప్రకటన

రెండు డిప్యూటీ ఫోర్మన్ ఉద్యోగాలకూ, రెండు కంప్యూటరు ఉద్యోగాలకూ దిగువ పేర్కొన్న అర్హతలుగల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ ఉద్యోగాలు శాశ్వతమైనవి. అయినా మున్ముందు శాశ్వతం చేయబడే అవకాశం వుంది.

అర్హతలు:—

డిప్యూటీ ఫోర్మన్

(1) అభ్యర్థి వయస్సు 1-7-1962 తేది నాటికి 50 సంవత్సరాలు దాటకుండా వుండాలి.

(2) పరిగడింపబడిన విశ్వవిద్యాలయం లేదా సంస్థనుంచి ప్రింటింగ్ టెక్నాలజీలో డిగ్రీ లేక డిప్లొమాపొంది వుండాలి.

(3) పరైన భారీ లెటర్ ప్రెస్ ప్రింటింగ్ హౌస్‌లో వివిధ శాఖలలో రెండు సంవత్సరాలపాటు అనుభవంపొంది వుండాలి.

కంప్యూటర్లు:

1. పైన డిప్యూటీ ఫోర్మన్ ఉద్యోగానికి (1), (3) వ సంఖ్యలవద్ద పేర్కొన్న అర్హతలు కలిగి వుండాలి.

రిజర్వేషన్లు:

ఈ రెండింటిలో ప్రతి ఉద్యోగంలోనూ ఒక ఖాళీ వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల కొరకూ, మరొక ఖాళీ నిమ్నవెనుకబడిన వారికు చెందిన అభ్యర్థుల కొరకు ప్రత్యేకింపబడినవి. ఈ రెండు ఉద్యోగాలలోనూ ఒక్కొక్క ఖాళీని తెలంగాణా వాస్తవ్యులైన అభ్యర్థులు (ముల్కీలు) నియమింపబడుతారు.

ఆయా కులాలకు చెందిన, ఆయా ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల కొరకు ప్రత్యేకింపబడిన ఖాళీలకు తగిన అభ్యర్థులు లభించనట్లయితే, ఇతర కులాలు, ఇతర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులను ఉద్యోగ నియామకానికై పరిశీలించడం జరుగుతుంది.

జీతపు స్కేలు:

డిప్యూటీ ఫోర్మన్:- రూ. 125-5-180-7½-220 మామూలు భత్యాలు అదనం.

కంప్యూటర్లు:- రూ. 80-4-100-5-150 మామూలు భత్యాలు అదనం.

దరఖాస్తులను దిగువ పద్ధతిలో ప్రాసి యీ క్రింద సంతకం చేసిన వారికి 26-1-1963 తేదినాటికి చేరాలి చేయాలి.

1. పేరు
2. చిరునామా
3. జన్మించిన తేది
4. కులం
5. ప్రాంతం
6. అర్హతలు
7. అనుభవం
8. మాతృభాష
9. దరఖాస్తు చేసిన ఉద్యోగం

పైన ప్లస్ (+) గుర్తుపెట్టిన అంశాలను ధ్రువపరిచే పత్రాల ప్రతులను దరఖాస్తుతో జతపరచాలి. వాటిని ఎవరైనా గెజిటెడ్ అధికారి ధ్రువపరిచి ఉండాలి.

ఎన్నిక చేయబడిన అభ్యర్థులు స్వంత ఖర్చుతోనే ఇంటర్వ్యూకు హాజరు కావలసి ఉంటుంది.

(టి. లక్ష్మారెడ్డి, ఐ. ఏ. ఎస్.)
ముద్రణశాఖ డైరెక్టరు
హైదరాబాద్-2.

6 వ సంయుక్త వారం!
విజయగోపాల్ ప్రొడక్షన్స్:
చిట్టితమ్ముడు

దర్శకత్వం: తిలక్
సంగీతం: పెండ్యాల.
తా: కాంతారావు, రాజబాల, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం.
గెస్టుఆర్టిస్టులు: అగ్గయ్య, దేవిక
దిల్‌షాద్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 7-30, 10-30.
8 వ వారం:
మార్కండేయ- వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
ఈగల్ ఫిల్మ్స్:
ప్రొఫెసర్
(ఈస్టుమన్ కలర్)

తా: పద్మిణికపూర్, కల్పన, లలితాపావర్.
రాయల్ - హైదరాబాద్
నటరాజ్ - (సికింద్రాబాద్)
(నూతన థియేటర్)
ఆటలు: 2-30, 7-30, 10-30.
మరియు ప్రకాష్- గుల్బర్గా
రేపటినుండి:
సాదియా- ఔరంగాబాద్
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

18 వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
(తెలుగు)
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
రాహత్- మునీరాబాద్
ఆటలు: 7-30, 10-30.
సెలెక్టు- బోలారం
ఆటలు: 2-00, 7-30, 10-30.
—ఈస్టిండియా రిలీజ్.

నేడే చూడండి:
విజయకోట వీరుడు
(తెలుగు)
తారాగణము: తెమిళగణేశన్, పద్మిని.
కమల్ టాకీస్
(చాదర్‌ఘాట్, హైదరాబాద్.)
ఆటల వేళలు: 7-30, 10-45.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

జనవరి 10 గురువారం

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 విజయవాడ వలె, 7-30 దేశభక్తి గీతాలు, 7-45 చేతబాగిత్, 8-00 ఆట-పా, 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం, 1-30 స్త్రీలకు (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్, ఎమ్. చిత్తరంజన్, వి. సరళ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 ఉ వా, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి. 8-40 విరామ సంగీతం, 8-45 జ్యోత్స్నా పాథ్యే: ఖయాల్, 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, ప్రాంతీయ రక్షణ దళం (మద్రాస్ నుండి రిలే), 10-00 జ్యోత్స్నాపాథ్యే: ఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాదు ఎ వలె, 1-00 శాస్త్రీయ సంగీతము, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, శాస్త్రీయ సంగీతము, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మన కర్తవ్యము: అత్యవసర పరిస్థితి - వస్తూత్పత్తి పనంగము, 7-45 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుర్యోదయం, తిరుప్పావై: ఎం. బాలమురళీకృష్ణ, సప్తగిరి: ఎస్. గోపాలరత్నం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 పాఠశాల సావిత్రీదేవి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 మహ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్, 9-00 వార్తల వ్యాఖ్యానం 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1-00 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్, 1-30 మణిమాల, విభిన్న ప్రాంతముల సంగీతము, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (హైదరాబాదు నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతము, 8-55 నేటి అంశం, 9-00 ఆం-వా, 9-20 ఫిల్మ్ సంగీతము, 9-45 అఖిలభారత రూపక కార్యక్రమము, 10-00 ప్రకటింపబడును, 10-15 నవరచన: మహేంద్రవాడ బావన్నశాస్త్రి, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అల్యుమినియం ఫ్యాక్టరీ ప్రారంభం

హైద్రాబాద్, జనవరి 8

రాష్ట్ర ప్రణాళిక, పంచాయతీ రాజ్య శాఖలమంత్రి డా: ఎం. చెన్నారెడ్డి అల్యుమినియం మెటల్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేసే నిమిత్తము జనవరి 10 వ తేది ఉదయం 9 గంటలకు హైద్రాబాదు నుంచి బయలుదేరి లింగంపల్లి వెళుతారు. ఉ: 10-45 గంటలకు అయన రాజధానికి తిరిగి వస్తారు.

రాష్ట్రంలోని విద్యుత్తు సరఫరా పరిస్థితి

1967 అంతానికి 8 వందల మెగావాట్లకు పెరిగే సూచన

హైద్రాబాద్, జనవరి 8

తృతీయ పంచవర్ష ప్రణాళికాలములో 240 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల లోయర్ సీలేరు హైడ్రో విద్యుత్ ప్రాజెక్టును నిర్మించే కార్యక్రమం అమలుకు తీసుకోబడుతుందని రాష్ట్ర విద్యుత్తు నీటి వనరులశాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

డాం నిర్మాణ దశలో వుండగానే సుమారు 2 వందల్లో డాం స్థలందాపుల వరకు ఒక కాలువను త్రవ్వేపథకంలో 25 మెగావాట్ల శక్తిగల విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు వీలేర్పడుతుందని నిపుణులు తెలిపిన సలహా పరిశీలనలో వున్నదన్నారాయన.

ఒరిస్సా-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యాన నిర్మించ సంకల్పించిన ఎగువసీలేరు హైడ్రోవిద్యుత్తు ప్రాజెక్టుకు సంబంధించిన కార్యకలాపాలు ప్రోత్సాహకరముగా సాగుతున్నాయన్నారు. ఒరిస్సా ప్రాంతానికి చెందిన బలిమెలవద్ద నిర్మించబడే మెయిన్ డాం నిర్మాణానికి సంబంధించినవని ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు వాడవద్ద నిర్మించతలపెట్టిన బియర్‌కు సంబంధించినవని అనులుకుతీసుకోబడిన వని ఆయనచెప్పారు.

1967 వ సంవత్సరము పూర్తి అయ్యే సరికి రాష్ట్రములోని విద్యుత్సరఫరా పరిస్థితి మెరుగుపడగలదని అప్పటికి విద్యుత్తు సరఫరాశక్తి మన మారు మూడువందల మెగావాట్లకు పెరగగలదని రాష్ట్రమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

చింతపండు వర్తకుల సంఘ వార్షికోత్సవం

విజయవాడ, జన 8

స్థానిక చింతపండు వర్తకుల సంఘం వార్షిక సమావేశము శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు అధ్యక్షతన జరిగింది.

శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు మాట్లాడుతూ వర్తకులు రక్షణ నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని కోరారు.

శ్రీ సుబ్బయ్య కార్యదర్శి నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, కె. రోశయ్య, ఎం. శ్రీరామమూర్తి, గాంధి లక్ష్మణ స్వామి మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ సుబ్బరామయ్య ప్రభృతులు ప్రసంగించారు.

ఉదయము మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ శిఖాకొల్లి వెంకటేశ్వర్లు జాతీయ పతాకము ఎగుర వేశారు. పిల్లలకు మిఠాయిపంచారు. (స్వ.వి:)

రాజస్థాన్ అసెంబ్లీలో పి.ఎస్.పి, సోషలిస్టుపార్టీల విలీనీకరణ

జైపూర్, జన 8

రాజస్థాన్ శాసనసభలోని సోషలిస్టు పార్టీ-ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు యునైటెడ్ పార్టీగా ఏకీకృతమైనవి.

రాకపోకలు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జనవరి 11 వ తేదీన ఉదయం 8 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి బచ్చన్నపేట వెళుతారు. అదే రోజున అయన ఘనపురం, నేరేడ్‌వల్లి, మొగుళ్ళపల్లి, హన్మకొండలను సందర్శిస్తారు. జనవరి 12 వ తేదీన శ్రీ రామచంద్రారెడ్డి ధర్మవరం, వెంకొండ, దోర్నకల్లు, ఖమ్మంలకు వెళుతారు. జనవరి 13 వ తేదీన మధ్యాహ్నం 1-30 గంటలకు అయన రాజధానికి చేరుకుంటారు.

(4 వ పేజీ తరువాయి)

విద్యార్థులు ప్రస్తుతం ఉన్న కాఠిన్యయనం నిమిత్తం అందు పాటులో ఉన్న సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవడమే వారు తమ భవిష్యత్తు కొరకు, దేశం కొరకు చేయగల ఉత్తమ సేవ. పూర్వకంటె ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులు. ఇంకా ఎక్కువ క్రమ శిక్షణ అలవరచుకొన్న విద్యార్థులు కావడం చేత వారు పూర్వం కంటె ఉత్తమ పౌరులుగా రూపొందుతారు. ఆవిధంగా వారు ఉన్నత స్థానాలు అందుకొని అమేయ బల సంపన్నుడూ, దయాదాక్షిణ్యాలు, ధర్మాధర్మ విచక్షణ లేని శత్రువులతో పోరాడవలసి వచ్చిన ఈ విపత్కర సమయంలో మాతృదేశానికి తోడ్పడ గలుగుతారు, శత్రువు భారత దేశం యొక్క ప్రాదేశిక సమగ్రతనే కాకుండా మొత్తం ఆసియా ఆఫ్రికా దేశాల నైతిక స్థాయిని, ప్రపంచంలో వాటి స్థానానికి పెద్దదెబ్బ కొట్టడానికే ప్రయత్నిస్తున్నాడు.

(బి. ఎఫ్. హెచ్. బి. జ్యాబ్జి)



(1) గుంటూరు డైరీనేజి స్కీంకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి గత నెల 24 న శంకుస్థాపనచేస్తున్న దృశ్యం ఈచిత్రంలో రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు కాసుబ్రహ్మానందరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య ప్రభృతులను చూడవచ్చు.

(2) తెనాలిలో గత నెల 25 న జరిగిన సభలో వేలం వేయబడ్డ పూలహారాన్ని కొన్న వ్యక్తిని ముఖ్యమంత్రి పుష్పమాలాలంకృతునిచేస్తున్నప్పటి దృశ్యం.

మద్యనిషేధంతొలగిస్తే వచ్చే అధికాదాయం కేవలం 50 కోట్లు

ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 8

మద్యనిషేధం దేశములో ఒకవేళ ఎత్తివేసేట్లయితే సుమారు 45 కోట్లు లేదా 50 కోట్లు ఆదాయము ఉంటుందని ప్లానింగ్ కమీషన్ దత్యాప్తువల్ల తేలిందని ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ చెప్పారు.

మద్యనిషేధం తొలగిపోతే 200 నుండి 300 కోట్లు ఆదాయం వస్తుందంటూ పత్రికల్లో వస్తున్న వార్తలు చాలా అతిశయోక్తులతో కూడినవని శ్రీమన్నారాయణ తెలిపారు. మద్యనిషేధము పాక్షికముగా ఉన్న రాష్ట్రాలలోను, మద్యనిషేధం అసులులో లేని రాష్ట్రాలలోను దానివల్ల వచ్చే ఆదాయము 50 కోట్లవరకూ ఉన్నదని ఆయన తెలిపారు కూడా.

కేంద్ర హోంమంత్రి యేర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశములో పాక్షిక మద్యనిషేధం ఉన్న రాష్ట్రాల్లో దాన్ని సమర్థవంతముగా అమలు జరిపేందుకు ఒక రీతి విధానాన్ని ఆలోచించడం సంభవించగలదని శ్రీమన్నారాయణఅన్నారు. యీ సమావేశములో ప్రతిపాదించేందుకు ప్లానింగు కమిషన్ ఒక వివరణ పత్రం తయారుచేస్తున్నదట.

ముఖ్యమంత్రులు జనవరి 19, 20 తేదీల్లో సమావేశమౌతారు.

చిన్నతరహా పరిశ్రమల విస్తరణ

శ్రీ ఎం.పి. పాయ్‌చే శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం

హైద్రాబాదు, జన 8

ఇక్కడ లఘు పారిశ్రామిక విస్తరణ శిక్షణసంస్థ నిర్వహిస్తున్న రెండవ శిక్షణ తరగతులు నిన్న ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీఎమ్.పి. పాయ్ యీ తరగతులకు ప్రారంభోత్సవము జరిపారు.

ఈతరగతులలో తొలిసారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులూ, సింహళ ప్రభుత్వ ప్రతినిధి ఒకరుశిక్షణని యీ సంస్థ ప్రధాన డైరెక్టరు, శ్రీ పి. నరసయ్య తెలియ జేశారు.

ఈ సంస్థగత ఒకసంవత్సరంలోనూ సాధించిన ప్రగతిపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శ్రీ ఎమ్.పి. పాయ్ సంతృప్తి వ్యక్తపరిచారు. చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశము వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈసంస్థలో ఫౌండేషన్ సలహాదారుగావున్న డాక్టర్ కె.ఇ. స్టైనెక్ యీ సంస్థలో రూపొందించబడిన కొత్త పద్ధతులను గురించి ప్రస్తావించారు.

శ్రీఎస్. సంజీవన్ ధన్యవాదాలు సమర్పించారు.

విమాన ప్రమాదాలు

న్యూఢిల్లీ, జన 8

అంబాలాకు సమీపంలో ఫ్లయిట్ లెఫ్టినెంట్ పి.ఎస్.గిర్, సాంగ్రూర్‌కు దగ్గరలో ఫ్లయింగ్ ఆఫీసర్, ఎం. పి. సింగ్ విమాన ప్రమాదాలలో మరణించారు. ఈ ప్రమాదాలకు కారణాలను విచారించటానికి న్యాయస్థానాలు యేర్పాటు చేయబడినాయి.

సరస్సు నిర్మాణం

విశాఖపట్నం, జనవరి 8

పరిహద్దు జిల్లా విశాఖపట్నం కూలివడి ధవళపేట ప్రవాహంనిలచిపోయి పెద్దసరస్సు యేర్పడింది.

లా కమీషనుకు సూచనలు

హైదరాబాదు, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ లా కమీషన్ 1962 డిశంబరు వెలాఖరుబాటికి భూమి, భూమిశిస్తు, పోలీసు, సహకారసంఘాలు, గ్రామ పంచాయతీలు, జూదము నివారణ, క్రిమినల్ సవరణ, వ్యవసాయోత్పత్తులు, వక్షుల మార్కెటింగ్ మొదలైన అనేక ముఖ్యఅంశాలకు సంబంధించిన 14 నివేదికలను ప్రభుత్వానికి సమర్పించింది.

ఇప్పుడు యీ కమిషను అడవులు, ఖనిజాలు, జిల్లా మునిసిపాలిటీలు, పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్లానింగ్‌కు సంబంధించిన శాసనాలను బాటిని ఏకీకరించి, మార్పులు, చేర్పులుచేసే నిమిత్తం పరిశీలిస్తున్నది. ఈ శాసనాలను సవరించేవిషయంలో జార్ అసోసియేషన్ కానీ లేక ఇతర పబ్లిక్ ప్రైవేటు సంస్థలుకాని ఏమైనా సూచనలుచేయదలిస్తే వాటిని రాష్ట్ర లా కమిషను కార్యదర్శి-(హైదరాబాదు సచివాలయం భవనాలకు ఎదురుగా)-కి 1963 జనవరి 31 వ తేదీ వరకు పంపవచ్చు.

కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరం

భారత సేవకసమాజ్ నిర్వహణ

న్యూఢిల్లీ, జన 8

కుటుంబనియంత్రణ సంక్షేమ వ్యవహారాల శిక్షణ శిబిరం ఒకటి నిన్న యిక్కడ ప్రారంభించబడింది ఇది 11 దినాలు నిర్వహించ బడుతుంది.

కేంద్రప్రభుత్వ సహాయముతో భారత సేవకసమాజ్ యీ శిబిరాన్ని నిర్వహిస్తున్నది. ఈ యేడాది జనవరి, ఫిబ్రవరి మాసాల్లో భారత సేవక సమాజ్ నిర్వహించదలుస్తున్న 200 శిబిరాల్లో ఇది మొదటిది. దేశము యావత్తునుండి 58 కుటుంబ నియంత్రణ కార్యకర్తలు యీ శిబిరములో పాల్గొంటున్నారు. వారిలో 13 మంది మహిళలున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ ప్రచారానికి గాను పనిచేసే కార్యకర్తలశిక్షణకై యీ శిబిరాలు ఆయా రాష్ట్రాలలో కూడా నిర్వహించబడుతాయి.

శక్తిమంతమైన విస్తరణ కార్యక్రమం

రైతులతో పటిష్ఠమైన అనుబంధం పెంపుదలకై

న్యూఢిల్లీ, జనవరి 8

పంటల వుత్పత్తిని పెంపొందించే వివిధ అత్యవసర కార్యక్రమాలను అమలుజరుపడానికి ఉజ్జ్వలమైన విస్తరణ కార్యక్రమం త్వరలోనే ప్రతిపాదనలను కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. వ్యవసాయం, పశుపోషణలు రెండిటికీ ఆ కార్యక్రమం వర్తిస్తుంది.

కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నేడిక్కడ విస్తరణ శాఖ సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతూ, ఆ ప్రతిపాదనలు కేంద్ర మంత్రిత్వశాఖలోని పథకాల రచయితలూ, పరిశోధనా సంస్థలోని శాస్త్రవేత్తలకూ రైతుల మధ్య పటిష్ఠమైన అనుబంధంగా వుంటుందనీ, అది పటిష్ఠంగా లేకపోతే అన్ని ప్రాజెక్టులూ దెబ్బతింటాయనీ అన్నారు. విస్తరణ కృషి కావ్యాడంబరంతో కూడివున్నది కాదనీ, రైతులతోకలసి చొచ్చుకు వెళ్ళి వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చడమనీ, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో శక్తిమంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

భారతీయులు ఉద్రేకపరులా?

విదేశీ విద్యార్థుల ప్రశ్నకు ప్రధాని వివరణ

అలహాబాద్, జన 8

భారతప్రధాని శ్రీ నెహ్రూ యీరోజ 9-55 లకు ఢిల్లీకి ఐ.ఎ.ఎఫ్. డకోటాలో వెళ్ళిపోయారు. ఆయన ఇక్కడ రెండురోజులున్నారు. ఆయన వెంట కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీకూడా వెళ్ళిపోయింది.

ఆనందభవన్‌లో నిన్న ప్రధాని శ్రీ నెహ్రూను అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థులు కలిశారు ప్రస్తుత భారత దేశరక్షణ పరిస్థితిని గురించి సైనికదురాక్రమణ వివాదాన్నిగురించిన పలు ప్రశ్నలు వేశారు. ఒక మలయా విద్యార్థి తమదేశం ఎలా ఇండియాకు సాయపడగలదో తెలుపాల్సిందిగా కోరగా అది మీదేశమే నిర్ణయించుకోవాలని ఆయనజవాబిచ్చారు మరో ప్రశ్నకాయన జవాబిస్తూ భారతదేశములో జీవితం విప్లవితం అవుతున్నదనీ సమాజం పారిశ్రామికవంతమౌతున్నదనీ విద్య విస్తరిస్తూ గ్రామసీమలు చైతన్యం పొందుతున్నాయనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

భారతీయులు ఉద్రేకపరులాఅన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ భారతదేశంలో కొన్ని ప్రాంతాల నివసించే ప్రజలు మిగతా ప్రాంతాల్లో నివసించేవారికన్నా ఉద్రేకపరులనీ అలాగే కొన్నిచోట్లఉన్న ప్రజలు ఎక్కువ మేధావులైతే మరికొన్ని ప్రాంతాలవారు దేహపుష్టిగలిగి సైనికులుగా పనికివస్తారనీ మరికొందరు వాణిజ్య వ్యాపారదృష్టి కలవారనీ వివరించారు.

సైనికులకు ఉచిత న్యాయ సహాయం

భారత బార్ అసోసియేషన్‌చే కమిటీ నియామకం

న్యూఢిల్లీ, జన 8

ప్రస్తుత అశాంతర పరిస్థితిలో సైనిక వ్యక్తులకు వారి కుటుంబాల వారికి ఉచిత న్యాయ సహాయం అందజేసే నిమిత్తం భారత బార్ అసోసియేషన్ ఒక కేంద్ర కమిటీని నియమించింది. ఆ కమిటీలో యీ దిగువ అడ్వొకేట్లున్నారు.

శ్రీయుతులు ఎం. సి. సెతల్వాడ్, సి. కె. దఫ్తారీ, ఎస్. వి. ఘటర్జీ, కె. ఎం. మున్షీ, ఎస్, ఎం. సిక్రీ, ఐ. ఎం. లాల్, జి. వి. పాయి, డా: సి. వి. అగర్వాల్, ఎస్. ఎస్. మిశ్రా, ఆర్. పి. ముఖర్జీ, హెచ్. సి. ధార్, వి. ఎల్. అగర్వాల్, జి. ఎస్. ఉల్లాల్, మాలిక్ అర్జున్ జాన్.

జాతీయ రక్షణ నిధికి
రాష్ట్రపతి అవార్డు చిత్ర వారోత్సవము
నమ్మినబంటు ... 11-1-63 శుక్రవారం
జయభేరి ... 12-1-63 శనివారం
తోడికోడళ్ళు ... 13-1-63 ఆదివారం
తెనాలిరామకృష్ణ ... 14-1-63 సోమవారం
భార్యాభర్తలు ... 15-1-63 మంగళవారం
మహాకవికాళిదాసు... 16-1-63 బుధవారం
మాంగల్య బలం ... 17-1-63, గురువారం
రోజుకు ఒక్కొక్క చిత్రము చొప్పున ప్రదర్శనం ఏర్పాటు.
జాతీయ రక్షణ నిధికి సంపూర్ణ సహకారములను ఇవ్వండి.
దిల్‌షాద్ టాకీస్
హైదరాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30.
—నవయుగ.

8 వ సంయుక్త వారం!
మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:
సన్ ఆఫ్ ఇండియా
టెక్నికలర్ వింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం
ప్యాలెస్-హైద్రాబాద్ అజంతా-సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 7-30, 10-30.
2 వ వారం: లిబర్టీ- వాండెడ్.
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారం!

సారథి స్టూడియోస్:
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ.
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30.
—నవయుగ.

హైదరాబాదు, హైదర్‌గూడ లోని "ఎనర్ జిక్" అనేభవనములో ఇప్పటివరకూ పనిచేస్తున్న విద్యాశాఖ పాంతీయ డిప్యూటీ డైరెక్టరు (హైదరాబాదు) కార్యాలయాన్ని 1963 జనవరి 1 వ తేదీన హైదరాబాద కింగ్ కోఠి రోడ్డులోని "నిజామత్ మంజిల్" అనే భవనంలోనికి మార్చారు.

వెండి బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి చంద్రయ్య

ఫోన్ నెంబర్ - 4890

హైద్రాబాద్, జనవరి 8

బంగారము	108-00
ఆర్నోల్ చిప్	108 25
వరసు	85-00
వెండి [1.కిలో]	209-00
చిల్లర 10 సగ్రాములు	2-15

సవరణ

గోలకొండపత్రిక 21-12-62 తేదీ పత్రిక 4వ పేజీలోగల "హెవీ ఎలక్ట్రికల్ (ఇండియా) లిమిటెడ్" టెండర్ నోటీస్ నెం. 28 ప్రకటనలోని జాబితాలోగల అంచనా మొత్తం క్రింద వున్న రు. 73,000/-లు దానిని రు. 7.3 %/-లుగా సవరించుకోగలరని కోరుచున్నాం.

ఎగ్జిబిషన్‌లో కుటుంబ నియంత్రణ స్టాల్

రాష్ట్ర ప్రణాళికల మంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జనవరి 8

అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనములో రాష్ట్రీయ కుటుంబ నియంత్రణ సంస్థ యేర్పాటుచేసిన స్టాల్‌ను ప్రణాళికలు పంచాయతీ రాజ్ శాఖల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి నిన్న ప్రారంభోత్సవముచేశారు.

ఆయన ఈ సందర్భములో మాట్లాడుతూ జనాభా పెరుగుదలను అదుపు చేయనిచో దేశ ప్రగతికై నిర్దేశించిన అభివృద్ధి ప్రణాళికల కొరకు కోట్ల కొలది రూపాయలను వెచ్చించినందువల్ల ప్రయోజనమేమీ వుండదన్నారు. నిర్ణీత జనాభాను దృష్టిలోవుంచుకొని ప్రణాళికలను రూపొందించటము జరుగుతోందన్నారు. అవధులు లేకుండా జనసంఖ్య పెరిగితే ప్రణాళిక లక్ష్యాలు తారుమారు కాగలవన్న అభిప్రాయాన్ని రాష్ట్ర మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి వెల్లడించారు. కుటుంబ నియంత్రణ సంస్థచే యు కృషికి ప్రభుత్వ సహాయసహకారము లుండగలవని ఆయన హామీయిచ్చారు. పబ్లిక్ వర్క్సు, విద్యుచ్ఛక్తి శాఖలకు కేటాయించిన మొత్తాలకుమించి ఖర్చు కాగా కుటుంబ నియంత్రణ శాఖకు కేటాయించిన మొత్తాలలో యెక్కువ ఖర్చు అయినట్లు కనబడటములేదని ఆయన చలోక్తిగా అన్నారు. పాల్గు విశిటర్లు, సాంఘిక సేవకులు ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది ప్రజలకొరకు పనిచేసేటట్లు చూడవలసిందని కుటుంబ నియంత్రణ సంఘ నిర్వాహకులకు ప్రణాళికల మంత్రి సలహాయిచ్చారు.

కుటుంబ నియంత్రణ ఒక రహస్య వ్యవహారముగా ప్రజల దృష్టిలో వున్నదని వాస్తవానికి యీ విషయములో రహస్యమనేది యేమీలేదని ఆయన స్పష్టముచేశారు. కుటుంబ నియంత్రణ అంటేయేమిటో ప్రతివ్యక్తి తెలుసుకోవలసిన అవసరం మెంతయినా వున్నదని అన్నారు కొన్నేండ్లక్రిందట కుటుంబ నియంత్రణకు సంబంధించి నిరోధాలు చాలా మంది అభ్యంతరము తెలిపే వారని వారే యీవాడు పరిమిత కుటుంబముకొరకు ప్రకటనా వాటిని అంగీకరిస్తున్నారన్నారు. కుటుంబ నియంత్రణ గడితశాస్త్ర సమస్యగా పేర్కొంటూ ఆర్థిక స్థితిగతులు సరిగా లేకపోతే ప్రతిపిల్లవానిని పెంచి పెద్ద చేయటము తలిదండ్రులకు భారముగా వుంటుందని ఆయన చెప్పారు. పిల్లలను సరిగా పోషించలేని వారు పిల్లలను కనటములోనే అర్థమేమీ లేదన్నారు కుటుంబ నియంత్రణ పద్ధతులు అనుసరించటం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రణాళికల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి వివరించారు.

కుటుంబ నియంత్రణ సంఘము తరపున శ్రీమతి ప్రేమలతాగుప్త రాష్ట్ర మంత్రి డా. ఎం. చెన్నారెడ్డికి స్వాగతము చెబుతూ సంస్థ ద్వారా జరుగుతున్న కృషిని వివరించారు.

కుటుంబ నియంత్రణ సంఘముచే తెలుగులో త్రైమాస పత్రికగా నడుపబడుతున్న "కుటుంబ మిత్ర" పత్రికను గ్రామీణులుకూడా చదవడానికి వీలుగా దీనిని రాష్ట్రములోని అన్ని పంచాయతీ సమితులు తెప్పించేటట్లు చూడవలసిందని రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీ రాజ్ శాఖల మంత్రికి విజ్ఞప్తి చేశారామె.

కుటుంబ నియంత్రణ సంఘ పుపాధ్యక్షులు డా. ఎం. కె. పండిట్ వందన సమర్పణ చేశారు.



వాల్తేరులో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉత్సవ రంగానికి (కాన్వొకేషన్ థియేటర్) ఈనెల 8వ తేదీన రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ శంకుస్థాపనచేశారు.

పనలేని చైనా వాదం:

గతంలో లడాఖ్‌ను పాలించిన దెవరు?

సరిహద్దు సమస్యపై భారత-చైనా దేశాల మధ్యజరిగిన సుదీర్ఘమైన సంప్రదింపులలో సాక్ష్యాధారాలతో విమిత్తములేకుండా తమ వాదమే సరియైనదని గుడ్డిగా నొక్కివక్కాణించడము చైనీయులకు అలవాటయింది. ఇక, భారత వాదానికో, సరిచూసుకోవడానికి వీలైన ఆధారాలు విస్తారంగా వున్నాయి. కాని, దానికి తాము అంగీకరించాలనీ, లేదా అసాక్ష్యానికి విలువలేదనీ చైనీయులు తేలికగా కొట్టివేసేవారు.

ఉదాహరణకు, చైనీయులు లడఖ్‌లో అక్సాయ్ చిన్ మా, దానికి పశ్చిమాన కొంత ప్రాంతాన్ని తమదని చెప్పారు. అక్సాయ్ చిన్ ప్రాంతము పరకూ తమ పాలన విస్తరించిందని కూడా చైనీయులు చెప్పుకున్నారు. 1962 డిసెంబరు 19వాటి జాతీయపత్రం (4 డిసెంబరు 28వ ప్రచురితం)లో భారత ప్రభుత్వం సూచించినట్లు, చైనీయులు తమ వాదానికి యిదివరకటివలెనే ఆధారం చూపలేదు.

పై పెచ్చు, 1960లో ఉభయదేశాల ప్రభుత్వాల ప్రతినిధులమధ్య జరిగిన సంభాషణలలో చైనావాదం నిలవలేదనీ, అక్సాయ్ చిన్ ప్రాంతము ఎన్నడూ చైనాకుగానీ టిబెట్‌కుగాని చెందివుండలేదని విస్తృతమైన సాక్ష్యాధారాలతో భారతీయ బృందము నిరూపించింది. సంప్రదాయం, అనవాయితీ, చరిత్ర, సంపులూ, ఒప్పందాలూ, పటాలూ, ఇతర ప్రశాలూ-వీటి ఆధారముతో భారతీయాధికారులు తమ వాదాన్ని నిరూపించారు. వాస్తవ స్థలనాధికారము కూడా భారతదేశానిదే అని వారు చూపారు.

చరిత్ర, సంప్రదాయం

10, 19 శతాబ్దాల మధ్య లడఖ్ టిబెట్‌లో భాగముగా వుండేదని చైనా అధికారులు గట్టిగా వాదించారు. కాని, తమ వాదాన్ని సమర్థించుకోవడానికి వారికి సాక్ష్యాధారము ఏమీ లేకపోయింది పాపం! 17వ శతాబ్దమువరకూ లడఖ్ స్వతంత్ర సంస్థానముగా వుండేదనీ, 17వ శతాబ్దములో అది మొగలాయి సామ్రాజ్యం క్రిందికి వచ్చిందని భారతీయాధికారులు సాక్ష్యాధారాలతో చూపారు.

1834 - 1841 సంవత్సరాల మధ్య జమ్ముకుచెందిన గులాబ్‌సింగ్ లడఖ్‌ను జయించారు. 1846లో అది భారత దేశములో బ్రిటిషు పాలన క్రిందికి వచ్చింది.

10వ శతాబ్దములో సైతం లడఖ్ స్వతంత్రసంస్థానంగానేవుండేదనీటిబెట్ ఆధీనముక్రింద ఎన్నడూలేదని కూడా భారతీయ బృందము లడఖ్ చారిత్రక పత్రముల ఆధారముతో నిరూపించింది.

అనవాయితీరీత్యా కూడా, లడఖ్ ప్రాంతములో భారతవాదపు సరిహద్దు సరియైనదే అని ఋజువవుతుంది. ఆ సరిహద్దు శ్రేణివరకూ వచ్చికజయళ్ళలో పశులశాపర్లూ ఎట్టి అడ్డంకిలేకుండా తమ పశువులను మేపుకునేవారు. చైనీయుల లేదా టిబెటన్ అధికారుల అనుమతితో నిమిత్తములేకుండా, లడఖీలు యీప్రాంతములో స్వేచ్ఛగా తిరిగేవారు.

రెండు సంధులు

లడఖ్‌కూ, టిబెట్‌కూ మధ్య సరిహద్దు పరిష్కారం సిద్ధమైనదీ, సంప్రదాయ సిద్ధమైనదీ, అనవాయితీగా వస్తున్నదీ అని నిరూపించడమేగాకుండా యీ సరిహద్దు రేఖ 1684, 1842 సంవత్సరాలమధ్య లడఖ్ - టిబెట్‌లమధ్య జరిగిన సంధులద్వారా ధ్రువపరచబడిందనికూడా భారతీయాధికారులు చూపారు. 1684 నాటి సంధి అధికారికమైనదికాదని చైనీయులు 1960 లో సంభాషణలలో వాదించారు. కాని, 1959 సెప్టెంబరు 26 నాటి లేఖలో భారత ప్రధాన మంత్రి ఆ సంధిని గురించి ప్రస్తావిస్తే, చైనీయులు అందుకు ఆక్షేపణ తెలుపనేలేదు. ప్రధాన మంత్రి నెహ్రూను కలుసుకున్నప్పుడు 1961 ఏప్రిల్ 29న చైతం చైనా ప్రధాని చౌఎన్‌లై తో సంధి జరిగిందని అంగీకరించారు. చౌఎన్‌లై ప్రకటనకు తప్పు భాష్యము చెప్పబడిందని అదే ఏడాదిలో ఆ తరువాత చైనా అధికారులు చెప్పారు. కాని ఆయన ప్రకటనకు ఎలా తప్పుడు భాష్యము యివ్వబడిందో వారు చెప్పలేదు.

1842 నాటి సంధి నిర్యుద్ధ సంధి మాత్రమే అని చైనా అధికారులు వాదించారు. కాని, నిర్యుద్ధపు సంధి జరిగిందీ అంటేనే సరిహద్దు నిర్ణయపడిందని అర్థం కదా. 1842 నాటి సంధిలో సరిహద్దును గురించి నిర్దిష్టముగా ప్రస్తావించబడలేదంటే, ఆ సరిహద్దు విషయము యిదివరకేపరిష్కృతమవడమే అందుకు కారణము.

తప్పుడు పటాలు

సరియైన సంప్రదాయసిద్ధ సరిహద్దు చూపే అనధికార చైనా చైత్రిక పటాలనుకూడా భారతీయ బృందము ఆధారముగా చూపింది. కాని అవి "పాకిటీ", "మొరటువి" అని చైనా అధికారులు వాటిని తీసిపారేశారు. ఈ విషయములో కూడా వారివాదం నిలకడగా లేదు. చైనీయులు కూడా పాతకాలపు కొన్ని చైనా పటాలను చూపారు. ఆ పటాల ఆధారముతోనే భారతీయ బృందము సంప్రదాయసిద్ధమైన భారత సరిహద్దును నిరూపించగలిగారు.

ఇతర దేశాలకు చెందిన నిష్పాక్షికులయిన పండితులు గీసిన దేశపటాలలోని భారత - చైనా సరిహద్దురేఖను సైతం వారు అధికారికమని స్వీకరించ అంగీకరించలేదు. నిజానికి చైనా అధికారులే ఆ పటాలను తమ అధికార వ్యవహారాలలోనే కొన్నాళ్లుగా ఉపయోగిస్తూ వచ్చారు.

చైనా వాదానికి అవి మద్దతు ఇవ్వనందున చైనీయులువాటిని పరిగణించ నిరాకరించారు.

ఇతర ప్రాంతాల మాట చెబుతే రుగు కనీసం అక్సాయ్‌చిన్ ప్రాంతములో తమ పాలన ఉందని నిరూపించుకునేందుకు కూడా చైనా అధికారులు 1960లో జరిగిన ఉభయదేశాల ప్రభుత్వ ప్రతినిధుల సంభాషణలలో ఏవిధమైన ఆధారమూ చూపలేకపోయారు.

భారతీయాధికారులు తమ వాదానికి ఆధారముగా రెవిన్యూ పత్రాలతోసహా విస్తారమైన లిఖితపూర్వక సాక్ష్యాన్ని చైనా అధికారుల ముందుంచారు. తమకు ఇరకాటముగా ఉన్నప్పుడు చైనీయులు ఎంతబలవత్తరమైన సాక్ష్యాధారాన్ని త్రోసివుచ్చారు.

సంభాషణలలో వారు వెగ్గలేకపోవడముతో వారు మొదట్లో చాటుమాటు దురాక్రమణకూ ఆ తరువాత ఖాళీ ఎత్తు దాడికి పూనుకున్నారు తరువాతి సంఘటనలు నర్వులకూ విదితమే

--సంపత్

మాతృదేశ రక్షణ కృషిలో మహబూబునగర్ జిల్లా ముందంజ

సొంత నియోజకవర్గములో శ్రీజె.వి. ముత్యాల్ రావు పర్యటనానుభవాలు

మహబూబ్‌నగర్, జన 8

దేశ అత్యవసర పరిస్థితి మరియు చైనా దురాక్రమణను గూర్చి తన నియోజకవర్గము ప్రజలకుద్బోధించ కార్యక్రమమును రూపొందించుకొని శ్రీ ముత్యాల్ రావు ఎం.పి. జనవరి 3,4,5 తేదీలలో మహబూబునగరం నియోజక వర్గములో పర్యటించిరి. వారు యీ సందర్భంలో మర్కుల్, ధన్‌వాడ, కోస్గీ ప్రాంతాలకార్యకర్తలను కలుసుకొనిరి. మహబూబునగరమునకు వీడు మైళ్ళమారములోగల హన్‌వాడా గ్రామాన్ని వీరు సందర్శించిన సందర్భములో అక్కడిగ్రామ వాస్తవ్యులు హరిజన వాడలోనొక సమావేశము జరిపిరి. ఆ సమావేశములో శ్రీముత్యాల్ రావు చైనీయులతో పోరాడుటకు సైన్యములోచేరి అనితర సాధ్యమైన తన త్యాగనిరతిని ప్రదర్శించ వలసిందిగా ప్రోత్సహించినందుకు పలువురు ప్రశంసించిరి. ఈ నిర్ణయానికి అక్కడి ప్రజలు తమ ప్రశంసలు తెలుపుటేగాక సైన్యంలోచేరి దేశానికి సేవ జేయుచు విజయ సాధనతో తిరిగి రమ్మనియు గ్రామపంచాయితీసభ్యులు "వీరతిలకాన్ని" ముత్యాల్ రావు ఎం.పి. నుదుటధరింప జేసిరి. వీరతిలక ధారణ సందర్భములో శ్రీ రావు వారికి కృతజ్ఞతతెలిపి ఎట్టి హామీలో సయిన సైన్యములోచేరి చైనీయుల దురాక్రమణ నెదుర్కొనుటకు మీరందరు ఆశీర్వదించండనియు, ఈ విధముగానే మీలోని యువకులకు ప్రోత్సాహమిచ్చి సైన్యములో చేరుటకు పంపవలసినదనియు మీరలా జేసిన వాడే పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వము మరింత బలపడుతుందనియు, చైనా ముష్కరులు దేశాన్ని వదిలి పారిపోయి అంతిమ విజయము మన దేశానికి తప్పక లభిస్తుందని వారినుద్దేశించి తెలిపిరి

అదే సాయంత్రము మహబూబునగరంలోల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశమొకటి జిల్లా కార్యాలయములో శ్రీ సిద్ధలింగప్ప డి.సిసి. ప్రసిడెంటుగారి అధ్యక్షతన జరిగెను.సమావేశంలో శ్రీ ముత్యాల్ రావుగారిలా పర్యవంగించిరి.

నేను మూడు నెలల క్రితము ఐక్యరాజ్యసమితికి భారతదేశ ప్రతినిధిగా వెళ్ళినా యితోధికంగా సేవజేయగలిగితిని, అక్కడి నాయకులతోవాస్తవిక విషయములు మీతో మనవిజేయుచున్నాను. అభివృద్ధి సాధించిన అమెరికా ప్రజలు వారిలోగల దేశభక్తి అనుపమానమైనది. వారు తమ హక్కులతో బాధ్యతలను గుర్తిస్తారు. వారిదేశం యింత సంపత్సమృద్ధికి కారణమయిందంటే అక్కడి ప్రతివ్యక్తి దేశమంటే తాను తానంటే దేశముగా పరిగణించి పనిజేస్తారు. కర్మాగారాలలోని కార్మికులు, వ్యవసాయరంగంలోనిరైతులు, వ్యాపారస్తులు, ప్రభుత్వోద్యోగులు తమకాలాన్ని శక్తిని దుర్వినియోగపరచరు. వారితో పోల్చుకొంటేమనం శతాబ్దాలు వెనుకబడిఉన్నట్లనిపిస్తుంది కాని మనదేశముగూడాస్వాతంత్ర్యానంతరము అన్ని రంగాలలో చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించింది. ప్రజాస్వామ్య పద్ధతులలో అధికార వికేంద్రీకరణ, పంచాయతీరాజ్య సంస్థాపన మున్నగు అభివృద్ధులు సాగించింది. లోకోత్తరమైనమనరాజ్యాంగవిధానం మన వైదేశిక తటస్థనీతిని శత్రువులు గూడా ప్రశంసిస్తున్నారు. అన్నిటికి మించి మన దేశానికి నెహ్రూలాంటి నాయకుడున్నాడు. ఇట్టివారు పదే పదే పుట్టరు. విశ్వములోనే యింకటి వ్యక్తి లేడంటే అతిశయోక్తి యెంత మాత్రమును కాదు. గాంధీజీయంతటి వ్యక్తిని విశ్వం ఇప్పటివరకు సృష్టించలేక పోయింది. అతని వారసుడయిన శ్రీ నెహ్రూ విశ్వవిఖ్యాతపురుషుడు ఇంతటి ఉత్కృష్టమయిన నాయకత్వాన్ని, మన ప్రజాస్వామ్య విధానాన్ని మన దేశ పురోభివృద్ధిని, ఐయిటి దేశములలోగల మన గౌరవప్రతిపత్తులను చూచి సహించ మిత్రదోషిణికి చైనా ఒడిగట్టింది. మనం త్రికరణ శుద్ధిగా శాంతిశాముర్యాన్ని అనుసరిస్తుంటే విరోధసంక్రింద ఆమరట్టింది. ఇది భారతదేశానికి-చైనాకు పొగుతున్న యుద్ధమువాదు. ఇది కేవలము ప్రజాస్వామ్యానికి, కమ్యూనిజానికి నడుమసాగుతున్న సంగ్రామం. మొత్తం ఆఫ్రో-ఆసియా రాజ్యాలకే భయపెట్టే కుత్సిత కుటిలతత్వం.

ధనికులు తగు ఉత్సాహముతో రక్షణ నిధికి తోడ్పడుట లేదు. పేదవంజాబు రాష్ట్రం అన్ని విధాల భారతమాత సేవకు తోడ్పడుతున్నది. చైనా దురాక్రమణ ప్రమాదాన్ని యిక్కడి ప్రజలు అంతగా గుర్తించక పోవుట ఎంతో విచారకరమైన విషయం. చైనా దురాక్రమణ పలవ మనల ఐక్యత ఘనీభవించింది. ధనవంతులలో త్యాగనిష్ఠ పెరగలేదు. దేశము మరక్షితంగా యున్నపుడేధనికుల ధనము పదవులు గలవారి పదవులు, భూస్వాముల భూమి మరక్షితముగా వర్ధిల్ల గలవు. దేశం ఆపదలో పడితే వీటికి రక్షణ ఎక్కడిది.

పాకిస్తాన్ వింతధోరణికి మనమెంతో విచారపడవలసి యున్నది. రావల్పిండిలో చర్చలకు దిగుతూ చైనాతో సరిహద్దు నిర్ణయము చేసుకొన్న చర్య ఎంత అత్యంతకరకరమైనదో ఊహించుకోగలరని కోరుతున్నాను. మహబూబునగర కార్యకర్తలనుద్దేశించి శ్రీ ముత్యాల్ రావుగారు తెలిపిరి.

అదేరాత్రి షాద్‌నగర్ టౌన్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశము జరిగింది. సమావేశములో మాట్లాడుతూ శ్రీ ముత్యాల్ రావు యువకులకు భారతమాత సేవల యావశ్యకత యున్నదనియు సమితి స్థాయి తో పరిషత్ స్థాయిలో శక్తిసామర్థ్యాలుగల యువకుల పట్టికను తయారు చేసి సైన్యములో చేరుటకు ప్రోత్సాహము, అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

ఆట పాటలు

(ఏకైక క్రీడా మాస పత్రిక)

హైదరాబాదు-29

జనవరి నెల పత్రిక

సంక్రాంతికి సంచికగా

వెలువడును.

సంక్రాంతికి గొప్ప ఆకర్షణ

ప్రేమకు తారతమ్యములుండవు...కాని-ఇరుగుపొరుగు యువతీ యువకుల ప్రేమకు ధనిక పేదరిక వ్యత్యాసములు అడ్డంకులై బాధిస్తాయి. అట్టి ప్రేమికులు ఎదుర్కొనే సమస్యలను,

తప్పక చూడండి!



కళాప్రపూర్ణ థియేటర్సు

ఇరుగుపొరుగు

దర్శకత్వం: L.N.మూర్తి * నిర్మాత: విజయసారథి

వాణిశ్రీ అశోక్.

సంగీతం: మాస్టర్ వేణు.

తారాగణం: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జానకి, గుమ్మడి, రేలంగి, సంధ్య, సి. యస్. ఆర్, నిర్మల, బాలయ్య, గిరిజ, శోభన్ బాబు, బాలకృష్ణ, యల్. విజయలక్ష్మి, ఇ. వి. సరోజ, నాగయ్య, రాజకుమారి.

మొదలగువారు నటించిన గొప్ప చిత్రము.

జనవరి 11 (శుక్రవారం) ఉ॥ 10-30

ఆటతో ప్రారంభం!

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 10-30, 2-30, 7-30, రాత్రి 10-30 గం.

సాగర్-హైదరాబాద్ & మనోహర్-సికింద్రాబాద్

మరియు లక్ష్మి- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్

11-1-63 శుక్రవారం ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

మహత్తర సన్నివేశములతో నిండిన అపరాధ పరిశోధక కథావస్తువు.

వర్మా ప్రొడక్షన్స్:

ఆంఖ్ మిచోలి

తా॥ మాలాసిన్హా, శేఖర్, అనూప్‌కుమార్, వజీర్.

దర్శకత్వం: రవీంద్రదేవ్

సంగీతం: చిత్రగుప్త.

లిబర్టీ- బషీర్‌బాగ్. హైదరాబాద్

ప్రకాశ్- మంగల్‌హాట్ హైదరాబాద్

రెండు థియేటర్లలో 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 7-30, 10-30

మినర్వా-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 2-30, 7-30, 10-30

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేడే ఉ॥ 10-30 గం॥కు బ్రహ్మాండమైన విడుదల

నరనారాయణుల మధ్యగల అసమాన మైత్రి; బంధుత్వము, చివరకు విరోధమును కూడా అత్యద్భుతముగా చిత్రించిన మహోజ్వల పౌరాణిక చిత్రము.

భారతీయుల భక్తి, విశ్వాసముల ప్రబోధించు మహత్తర ఇతివృత్తము.

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీకృష్ణార్జునయుద్ధము

నిర్మాత, దర్శకుడు:

కె. వి. రెడ్డి B. SC. (Hons)

తారాగణం: ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, వి. సరోజాదేవి, గుమ్మడి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, ఛాయాదేవి, మిక్కిలినేని, కాంతారావు, చదలవాడ, కుటుంబరావు.



ప్రభాత్ ప్యారడైజ్

హైద్రాబాద్ సికింద్రాబాద్

రోజుకు నాల్గు ఆటలు:

10-30, 2-00, 7-30, 10-45 గం॥

ఆశాభంగము కలుగకుండా మీ సీట్లు అడ్వాన్స్‌గా బుక్ చేసుకోండి.

మరియు రామా వరంగల్ హనుమాన్ రాయ్‌చూర్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం

—విజయ విడుదల.

Edited printed and pblished by N. NrothmReddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)